

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 12, ఏప్రిల్, 2023 16 పేజీలు


## బండి కస్టడీ పిటిషన్ డిస్మిస్

వరంగల్ క్రైం, ప్రభాతవార్త : వరంగల్‌లో పదవ తరగతి పరీక్ష పేపర్ల లీకేజీ కేసులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కస్టడీ కోరుతూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌ను హన్మకొండ కోర్టు మంగళవారం డిస్మిస్ చేసింది కోర్టు.





16లో..

## రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 34

సహర్

ఉ॥ 04 : 36



## సంజయ్‌తో నాకేమన్నా గట్టు పంచాయితీ ఉందా?




2 లో..

- నాకు అక్రమ ఆస్తులున్నట్లు రుజువు చేస్తే ఉద్యోగం వదిలేస్తా
- అరెస్టు అవ్వగానే బీజేపీ నేతలు నాపై ఆరోపణలు చేస్తున్నారు
- గతంలో చేయని ఆరోపణలు ఇప్పుడు ఎందుకు చేస్తున్నారు
- సెటిల్మెంట్ ఆరోపణలు చూస్తే నవ్వాలో ఏడవాలో తెలియట్లేదు
- వరంగల్ సీపీ రంగనాథ్

వరంగల్ క్రైం,ప్రభాతవార్త :

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌తో నాకు గట్టు పంచాయితీలు ఏమీలేవని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన విమర్శలు, ఆరోపణల నేపథ్యంలో మంగళవారం కమిషనరేట్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ సంజయ్ ఆరోపణలపై తీవ్రంగా ప్రతిస్పందించారు. నాకు అక్రమ ఆస్తులు ఉన్నట్లు రుజువు చేస్తే ఉద్యోగం వదిలేస్తానని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఉద్యోగం చేస్తున్నానని అరెస్టు అవ్వగానే బీజేపీ నేతలు నాపై ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## నీరుగారిన నిషేధం



2 లో..



- పేరుకే నిషేధం..యథేచ్ఛగా వినియోగం
- జిల్లాలో భారీగా పెరిగిన ప్లాస్టిక్ వాడకం
- మనుషులు, జంతువుల ప్రాణాలకు ముప్పు
- నిషేధం అమలులో మున్సిపల్, పంచాయతీలు విఫలం

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

తేలికపాటిదని పాలిథిన్ కవర్ల వాడకానికి ప్రజలు అలవాటు పడిపోయారు. ఖాళీ చేతులతో వెళ్లడం..ఎలాంటి వస్తువునైనా పాలిథిన్ కవర్లలో తెచ్చుకోవడం పరిపాటిగా మారిపోయింది. అయితే పొంచి ఉన్న పెను ప్రమాదాన్ని ఎవరూ గుర్తించలేకపోతున్నారు. కేన్సర్ వంటి ప్రమాకర వ్యాధులకు ప్లాస్టిక్ వాడకం కూడా ఒక కారణమని విద్యావంతులకు తెలుసు..

## లక్ష్యానికి దూరంగా మనఊరు మనబడి



2 లో..

- నాణ్యత లోపంతో నిర్మాణ పనులు
- పిఆర్ ఉప కార్యనిర్వాహక ఇంజనీరింగ్ కార్యాలయం అడ్డా
- జిల్లా కలెక్టర్ ఆదేశాలను పాటించని అధికారులు
- కమీషన్ల మాయతో నాసిరకంగా నిర్మాణాలు

ఏటూరునాగారం/కన్నాయిగూడెం, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మౌళిక సదుపాయాలు నిర్మించాలని మన ఊరు మన బడి కార్యక్రమాన్ని తీసుకొస్తే గుత్తేదారులు కొందరు స్వార్థపూరిత అధికారులతో కుమ్మక్కై సమయపాలన పాటించకుండా తమ ఇష్టా రీతిలో నిర్మాణాలను కొనసాగిస్తున్నారు. జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య ఎన్నోసార్లు ఉన్నత సమీక్షలు జరిపి నాణ్యత ప్రమాణాలకు ఎక్కడ లోటు రాకుండా ఉన్నతంగా నిర్మాణాలు చేపట్టాలని అధికారులను హెచ్చరించారు.

## డోర్నకల్ నియోజక వర్గంలో బోరు పంచాయితీ

వారం గడిచినా బోరుపంపు కరెంటు స్తంభం పైననే చర్చ





2 లో..

## ఏజెన్సీ ఏరియా భూముల్లో ఆగని అక్రమ కట్టడాలు

- ఆచరణలో అమలుకు నోచుకోని పెసా చట్టం
- అధికారుల నోటీసులు ఇచ్చినా బయపడని నిర్మాణదారులు

నర్సంపేట, ప్రభాతవార్త

పట్టణ శివారు రాజుపేట ఏజెన్సీ ఏరియాలో నిబంధనలకు విరుద్దంగా అక్రమ కట్టడాలు కొనసాగుతూనే ఉన్నాయి.ఈ గ్రామ పంచాయతి పరిధిలో ఉన్న భూములన్ని ఏజెన్సీ ప్రాంతంగా ప్రభుత్వం గుర్తించింది.



2 లో..

# బండి కస్టడీ పిటీషన్ డిస్మిస్

(మొదటి పేజీ తరువాయి..)

ఏప్రిల్ 11వ తేదీ ఈ పిటిషన్‌పై కోర్టులో విచారణ జరిగింది. కస్టడీ అవసరం లేదని, ఇప్పటికే పోలీసుల విచారణ పూర్తయిందంటూ బండి సంజయ్ తరుపు లాయర్ల వాదనలతో కోర్టు ఏకీభవించింది. దీంతో పోలీసులు దాఖలు చేసిన కస్టడీ పిటిషన్ కొట్టి వేసింది. కేసులో కుట్ర కోణం లేదని, కస్టడీలోకి తీసుకొని విచారించాల్సిన అవసరం లేదని బండి సంజయ్ తరుపు లాయర్లు వాదనలు వినిపించారు. ఈ క్రమంలో బండి సంజయ్‌తో పాటు జైలుకు వెళ్లిన మరో ముగ్గురికి కూడా బెయిల్ మంజూరు చేసింది హన్మకొండ కోర్టు. కొన్ని కండిషన్స్ కింద ఈ ముగ్గుర్గురికి బెయిల్ మంజూరైంది. ఆర్డర్ కాపీ రాగానే ముగ్గురు నిందితులు కరీంనగర్ జైలు నుంచి విడుదల కానున్నారు. ఈ కేసులో ఏ1గా బండి సంజయ్ ఉన్నారు. టెన్త్ పేపర్ లీక్ కేసులో మొత్తం ఐదుగురు నిందితులుగా ఉన్నారు. బండి సంజయ్‌తో పాటు అరెస్టు అయిన మరో ముగ్గురిని కలుపుకుంటే మొత్తం నలుగురికి బెయిల్ మంజూరైంది. ఒకరు మైనర్‌గా ఉన్నారు. ఆ బాలుడిని ఇంకా అరెస్టు చేయలేదు పోలీసులు.

# సంజయ్‌తో నాకేమన్నా గట్టు పంచాయితీ ఉందా?

(మొదటి పేజీ తరువాయి..)

నాపై సెటిల్మెంట్ ఆరోపణలు చూస్తే నవ్వాలో ఏడవాలో తెలియట్లేదు. నేను ఎక్కడ పని చేసిన అక్కడ జనం నన్ను గుర్తుంచుకుంటారు. ప్రమాణం చేసే ఉద్యోగంలోకి వచ్చా. ప్రతిసారి చేయాల్సిన పని లేదు అది శాస్త్రీయమంటూ చెప్పారు. పోలీస్ స్టేషన్‌లో న్యాయం జరగాలని నేను ప్రగాఢంగా నమ్ముతానన్నారు. నాపై నమ్మకంతో గ్రీవెన్స్ సెల్‌కు వందల మంది వస్తుంటారు అని రంగనాథ్ వివరించారు. ఎంపీ సంజయ్‌కి వీలుంటే రేపు గ్రీవెన్స్ సెల్‌కు రావాలి అంటూ హితవు పలికారు. ఈ కేసు పేపర్ లీకేజీ కాదు ఇది మాల్ ప్రాక్టీస్ మాత్రమే. నిందితులుగా ఉన్న వారి నుంచి మాల్ ప్రాక్టీస్‌కు ముందు విషయాలు సేకరిస్తున్నామని కమిషనర్ తెలిపారు. కేసులో ఉన్నవాళ్లు దర్యాప్తును తప్పుపట్టడం కామన్. అరెస్టు అవ్వగానే బీజేపీ నేతలు నాపై ఆరోపణలు చేస్తున్నారు. గతంలో చేయని ఆరోపణలు ఇప్పుడే ఎందుకు చేస్తున్నారు. కేసులో ఇరుక్కున్నామని అక్కసుతోనే ఈ ఆరోపణలు చేస్తున్నారంటూ విమర్శించారు. ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీని బెదిరించడం సరి అయింది కాదు. మేము మా ఉద్యోగ ధర్మాన్ని నిర్వహిస్తున్నాం. బీజేపీని ఇబ్బంది పెట్టే ఆలోచన మాకు లేదు. బండి సంజయ్ వ్యాఖ్యలు ఒక రకంగా బెదికించడంగా భావిస్తున్నామని సీపీ చెప్పారు. నేను ఖమ్మంలో చేసినా, నల్లగొండలో చేసినా, ఇక్కడ నా పని విధానం, నా గురించి బీజేపీ కార్యకర్తలను అడగండి. బెదిరింపులకు లొంగేది ఎక్కడ ఉండదంటూ సీపీ రంగనాథ్ తెలిచ్చ చెప్పారు. నల్లగొండ, మిర్యాలగూడ సంఘటనలో మారుతీరావు సీన్లో ఎక్కడ ఉండరు. అయినా ఏ1గా కేసులో పెట్టాము. ఎందుకంటే ఆయనే సూత్రదారి. పేపర్ మాల్ ప్రాక్టీస్ కేసులో కూడా బండి సంజయ్‌ని అందుకే ఏ1గా నమోదు చేసినట్లు పేర్కొన్నారు. బండి సంజయ్‌తో నాకు ఏమైనా గట్టు పంచాయితీ ఉందా? నాకు పరిచయం లేదు. ఉన్నసాక్ష్యాలను బట్టి కేసులో ముందుకు సాగుతామంటూ స్పష్టం చేశారు. సత్యంబాబు కేసులో నేను దర్యాప్తు అధికారిని కాదని చెప్పారు. నందిగామలో ఇతర కేసుల విషయంలో నేను స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్నాను. అంతే తప్పసత్యం కేసు దర్యాప్తు అధికారిని నేను కాదు. బండి సంజయ్ ఫోన్ మా దగ్గరికి రాలేదు. తర్వాత ఆయన బెజ్జంకి దగ్గర ఫోన్ స్విచ్చాఫ్ అయిందని సీపీ రంగనాథ్ చెప్పారు. ఆ విషయంపై కరీంనగర్ పోలీసులు ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు. ఈ విషయంలో నేను మాట్లాడను. మా దగ్గర ఆధారాలు, సాక్ష్యం లేకుండా కేసు నమోదు చేయం. అన్ని ఉన్న తర్వాత పరువునష్టం ఎలా వేస్తారు? అంటూ ప్రశ్నించారు. నేనేం పరువు నష్టం వేయను. ఆయన ఆరోపణలకు వివరణ మాత్రమే ఇది. మరోసారి కూడా ఈ వివరణ ఇవ్వనని సీపీ స్పష్టం చేశారు.

# నీరుగారిన...నిషేధం !

(మొదటి పేజీ తరువాయి..)

అయినప్పటికీ దీని వాడకం ఆగడం లేదు. నిషేధం అమలులో ఉన్నప్పటికీ వినియోగం తగ్గడం లేదు. ఫలితంగా పర్యావరణానికి పెను ప్రమాదంగా మారింది. అయిన..ప్లాస్టిక్ నిషేధం అధికారులకు పెనుసవాల్‌గా మారింది. తనిఖీల ఊసే ఎత్తని అధికారులు ఈసారి దృష్టి సారించేనా..?అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

ప్లాస్టిక్ బూతం కోరలు చాస్తుంది. పేరుకు నిషేధం అమలులో ఉన్నా..బహిరంగ ప్రదేశాలు, సముదాయాలు, మార్కెట్లు, ఎక్కడా చూసినా ప్లాస్టిక్ కవర్లే దర్శనమిస్తున్నాయి. నిత్యం జిల్లా వ్యాప్తంగా లక్ష పైచిలుకు ప్లాస్టిక్ కవర్లు ఉపయోగిస్తున్నారు. ప్లాస్టిక్ కవర్లు లేనిదే రోజు గడువదన్నట్లు మారిపోయింది. గుడ్డ, జూట్‌తో చేసిన బ్యాగులు వాడాలని పదేపదే చెబుతున్నా..ప్రజలు దానిని నిర్లక్ష్యం చేస్తున్నారు. వ్యాపారులు బహిరంగంగా ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్నా..సంబంధిత అధికారులు చర్యలు చేపట్టడంలో మీనమేషాలు లెక్కపెడుతున్నారు. ప్లాస్టిక్ బూతం మానవాళికి ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిషేధిత ప్లాస్టిక్ వినియోగం విపరీతంగా పెరిగి పోయింది. అయినా వాటి నిర్మూలనా అంతంతా మాత్రంగానే సాగుతోంది. ప్లాస్టిక్‌పై నిషేధం విధించినా అమల్లో అధికారుల నిర్లక్ష్యం స్పష్టమవుతుంది. ఇది హానీకరం అని తెలిసినా వినియోగం మాత్రం తగ్గడం లేదు. నిబంధనల ప్రకారం అధికారులు ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తున్నా వారిపై కఠిన చర్యలు తీసుకొని, జరిమానాలు విధించాలి కానీ అలాంటిది జిల్లాలో ఎక్కడకూడా అగుపించడం లేదు. తద్వారా ప్లాస్టిక్ వినియోగం విపరీతంగా జరుగుతోంది. ఉదయం లేచిన దగ్గరి నుంచి ఇంటికి టిఫిన్ తెచ్చుకోవాలన్నా సరుకులు, కూరగాయాలు, పండ్లు, పిల్లలకు చిరుతిండ్లు, ఆన్‌లైన్ షాపింగ్‌ల వరకు..ప్రతి దానికి లెక్కకు మిక్కిలిగా సింగిల్ యూజ్(ఒకసారి వాడి పారేసేది) ప్లాస్టిక్ కవర్లు వస్తువులు మన ఇంటికి చేరుతున్నాయి. ఆహార పదార్థాలు సైతం ప్లాస్టిక్ కవర్లలో తెచ్చుకుంటున్నాం. దీంతో ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరంగా మారినప్పటికీ వినియోగదారులు గత్యంతరం లేక వీటినే వినియోగించే పరిస్థితి ఏర్పడింది.

### -నిషేధం ఉన్నా...

జిల్లాలో ప్లాస్టిక్ కవర్లపై నిషేధం ఉన్నా కానీ కాసులు కురిపించే వ్యాపారం కావడంతో నిషేధం ఉన్నా కానీ అవి ఏమాత్రం కనిపించడం లేదు. ప్లాస్టిక్ వినియోగంలో జిల్లాలో భారీగా పెరుగడంతో వ్యాపారులు కూడా వీటి అమ్మకాలను భారీగా పెంచేశారు. ప్లాస్టిక్ సంచుల అమ్మకందారులు తమ చేతి వాటాన్ని ప్రదర్శిస్తున్నారు. ఆరోగ్యంపై స్పృహ పెరిగాక చాలామంది మినరల్ నీటిని తాగేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈనీటిని ప్లాస్టిక్ క్యాన్‌లలో నిల్వ చేసి సరఫరా చేస్తున్నారు. బాగా వేడి వాతావరణంలో ఉన్నప్పుడు క్యాన్లు సీసాల్లో నిల్వ చేసిన నీటిలో ప్లాస్టిక్ వ్యర్థాలు కలవడానికి 15నిమిషాలు సరిపోతుంది. అంతేకాదు ఇండ్లలో గృహోపకరణాలుగా తివాచీలు, సోఫా కవర్లు, కర్టెన్లూ ప్లాస్టిక్‌వే వినియోగిస్తున్నారు. వాటిని సింథటిక్ ఫైబర్‌తో తయారు చేస్తారు వాటిలోని ప్లాస్టిక్ కణాలు గాలిలో కలుస్తాయి. ఆవాయువును పీల్చినపుడు శ్వాసకోస సమస్యలు తలెత్తుతాయి. ప్లాస్టిక్‌లో కృత్రిమ రంగులు, రసాయనాలు ప్లాస్టిక్‌సైజర్లు ఇతర మూలకాలను వినియోగిస్తారు. ఇవి రకరకాల క్యాన్సర్‌కు కారణాలు. ఈప్లాస్టిక్ సంచుల్లో ఆహర పదార్థాలు ప్యాకింగ్ చేసినప్పుడు ఇందులో ఉండే దాతువులు ఆహారంలో చేరి అనారోగ్యానికి కారణమవుతున్నాయి. అంతేకాదు పిల్లలు, పెద్దలు విద్యాలయాలకు, కార్యాలయాలకు తీసుకెళ్లే భోజనం, అల్పాహారం డబ్బాలు ఎక్కువగా ప్లాస్టిక్‌వే. ఆడబ్బాలో వేడి ఆహారం ఉంచితే హానికరం రసాయనాలు అందులో కలుస్తాయి. పాలిథిన్ సంచుల్లో సాంబారు, కూరలు, పచ్చళ్లు, చాలా మంది దుకాణాల నుండి తెచ్చుకొని తింటుంటారు. పలచటి సంచుల్లో ఆహార పదార్థాలను నిల్వ చేయడం వల్ల ఇందులో ఉండే రసాయనాలు కలిసి జీర్ణకోశ వ్యాధులు వస్తాయి. జిల్లాకేంద్రంతో పాటు జిల్లాలోని కాటారం, మహదేవపూర్, గణపురం, చిట్యాల, రేగొండ, కాళేశ్వరం తదితర ప్రాంతాల్లో ప్లాస్టిక్ వినియోగం పెద్ద ఎత్తున జరుగుతుంది. ప్రతిరోజు పెద్ద ఎత్తున చెత్తె పోగవుతోంది. ఇందులో ప్లాస్టిక్ అగ్రభాగాన ఉంటుంది. పారిశుద్ధ్య సిబ్బంది రోజు సేకరిస్తున్న చెత్తలో ప్లాస్టిక్ వ్యర్థాలు దర్శనమిస్తునే ఉన్నాయి. ప్రజలు ఇష్టానుసారంగా వాడటం అధికారులు ప్లాస్టిక్ నిషేధంపై దృష్టి సారించకపోవడంతో పరిస్థితి మళ్లీ మొదటికొస్తోంది. కాగా ప్లాస్టిక్ కవర్లు వస్తువుల వల్ల జరిగే నష్టాలను ప్రజల్లో అవగాహన కల్పించాలని పర్యావరణ వేత్తలు కోరుతున్నారు.

# ఏజెన్సీ ఏరియా భూముల్లో ఆగని అక్రమ కట్టడాలు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వ చట్టం ప్రకారం 1/70 యాక్టు ఈ భూములకు వర్తిస్తుంది. ఇట్టి భూముల్లో క్రయ విక్రయాలు కాని ఎలాంటి అనుమతులు లేని నిర్మాణాలను చేయకూడదు కాని కొంత మంది యదేచ్ఛగా అక్రమాలు చేపడుతూ పెసా చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారు. రెవిన్యూ అధికారులు ఏజెన్సీ ఏరియాలో అక్రమ నిర్మాణాలు కొనసాగించవద్దని నోటీసులు ఇచ్చినప్పటికి పట్టించుకోవడం లేదు. ఇష్టారాజ్యంగా నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి. పాఖాల రోడ్డులో 200 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు జరుగుతుండటంతో ఈ ఏరియాలో భూములకు విపరీతమైన రేట్లు పెరిగాయి. దీంతో ఇట్టి భూములపై కన్నేసిన గిరిజనేతరులు ఎడా పెడా భూములు కొనుగోలు చేసి అక్రమ కట్టడాలు కొనసాగిస్తున్నారు. గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండా నిర్మాణాలను కొనసాగిస్తున్నారు. నర్సంపేట, అశోక్‌నగర్ ప్రధాన రహదారి పక్కన 117 సర్వే నెంబర్ గల భూమిలో కొంత మంది చుట్టు ప్రహారి గోడ నిర్మాణం చేసి దర్జాగా ఇల్లు నిర్మిస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు సైతం తక్కువ ధరలకు భూములు కొని కోట్లకు పడగలెత్తుతున్నారు. అక్రమంగా నిర్మిస్తున్న ఇంటి వద్దకు పోయి రెవిన్యూ అధికారులు నోటీసులు ఇవ్వడానికి ప్రయత్నించగా పంచాయతీ కార్యదర్శి పట్టించుకోకుండా వాటిని తిరస్కరించారని కార్యదర్శి సతీష్ తెలిపారు. ఇదిలా ఉండగా స్థానిక తహసీల్దార్ రామ్మూర్తి స్పందిస్తూ రాజుపేట గ్రామపంచాయతి శివారు చింతగడ్డతండా రైస్ మిల్లుల సమీపంలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. గ్రామ పంచాయతి అనుమతి లేకుండా ఎవరు ఎలాంటి నిర్మాణం చేపట్టకూడదని 117 సర్వే నెంబర్ గల భూముల్లో క్రయ విక్రయాలు జరగకూడదని ఏజెన్సీ భూమిలో వ్యాపారం చేయకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఇప్పటికే సూచిక బోర్డులు ఏర్పాటు చేశామని అక్రమ నిర్మాణాలకు నోటీసులు సైతం ఇస్తామని తెలిపారు.

# లక్ష్యానికి దూరంగా మన ఊరు మన బడి

(మొదటి పేజీ తరువాయి..)

అయినా కమిషన్ల మత్తులో పడి ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయం, పంచాయతీరాజ్ సబ్ డివిజన్ ఏటూరునాగారం కేంద్రంగా పనిచేస్తున్న అధికారులు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య ఆదేశాలను తుంగలో తొక్కి గుత్తేదారిచ్చే కమిషన్లే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కలల సహకారమైన మన ఊరు మన బడి ప్రాజెక్టును ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాలలో నిర్లక్ష్యంగా వదిలేశారు. ఉప కార్య నిర్వాహక ఇంజనీర్ కార్యాలయం, పంచాయతీరాజ్ సబ్ డివిజన్ ఏటూరునాగారం అధికారుల నిర్లక్ష్యపు పనితనానికి దర్శనంగా నిలుస్తున్న సంఘటన ఇది. ముప్పనపల్లి గ్రామంలో మండల పరిషత్ పాఠశాల గల కాంపౌండ్ వాల్ పూర్తిగా పనికిరాని ఇటుకలతో నిర్మించడం వలన క్యూరింగ్ సరిగా చేయకపోవడం వలన గోడలు బీటలుగా మారిన సంగతి తెలిసిందే. అదే ముప్పనపల్లి మండల పరిషత్ పాఠశాలలో 10లక్షలతో నిర్మిస్తున్న సైన్స్ ల్యాబ్ బిల్డింగ్ నిర్మాణం పూర్తిగా నాణ్యత లేని బూడిద ఇటుకలతో నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణ పనులు ఎంత కాలం ఉంటాయో ఎప్పుడు పాడవుతాయో ఇక ఇంజనీరింగ్ అధికారులకే తెలియాలి, ఇంజనీరింగ్ అధికారులు గుత్తేదారుల దగ్గరనుండి పెద్ద ఎత్తున ముడుపులు తీసుకుని నిర్మాణ పనులను పర్యవేక్షించకుండా ఉంటున్నారని స్థానిక యువత ఆరోపిస్తున్నారు. జిల్లా స్థాయి అధికారులు కూడా హెచ్చరించకపోవడం పలు విమర్శలకు దారితీస్తోంది. పది కాలాలు భద్రతగా ఉండవలసిన నిర్మాణాలు పూర్తి కాకముందే బీటలుగా మారుతున్నాయని పలు ప్రజా సంఘాలు అధికారుల తీరును బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయం ఏటూరునాగారం కేంద్రంగా కోట్ల రూపాయాలతో పలు గ్రామాలలలో వివిధ రకాలపనులు జరుగుతున్నాయి. ఇంజనీరింగ్ విభాగంకి చెందిన ఉన్నత అధికారి ఒకరు కొన్ని నిర్మాణ పనులలో బినామీలతో వాటాదారుగా ఉండి నిర్మాణాలు చేపడుతున్న జిల్లా స్థాయి ఉన్నతాధికారులు స్పందించకపోవడం వెనుక అంతర్యం ఏమిటని మేధావులు ప్రశ్నిస్తున్నారు. మన ఊరు మన బడి పనుల్లో కేవలం 10లక్షలతో నిర్మితమయ్యే పాఠశాల సైన్స్ ల్యాబ్ ఇప్పటివరకు పూర్తి అవ్వకుండా పూర్తిగా నాణ్యతలేని బూడిద ఇటుకలతో నిర్మించడం ప్రభుత్వ ఖజానాకు కన్నం వేయడం కాకుంటే మరేంటని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలా చూస్తే మండలంలో ప్రభుత్వ నిర్మానాల పనులు ఎలా ఉన్నాయో కండ్లకు కట్టినట్లు కనిపిస్తున్నాయి. జిల్లాస్థాయి ప్రభుత్వ యంత్రాంగం నాసిరకం నిర్మాణాలను స్వాగతిస్తు అక్రమార్గములతో కోట్ల రూపాయలు కూడా పెట్టి పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయం ఏటూరునాగారం కేంద్రంగా ఉదయించిన అవినీతి రవికాంతులపై కన్నేసి కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్యను కోరుతున్నారు. బినామీలతో కాంట్రాక్ట్ పనులు దక్కించుకున్న గుత్తేదారులతో ఈ అవినీతి అధికారి సెటిల్మెంట్లకు అడ్డాగా వినియోగించుకుంటున్న అడ్డాపై స్పెషల్ ఫోకస్‌తో రేపటి మీ వార్త దినపత్రికలో...

# డోర్నకల్ నియోజక వర్గంలో బోరు పంచాయితీ

ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్ :

బోరు కరెంటు స్తంబాలపై చర్చించాల్సినది ఏమి ఉంటుందని అనుకుంటున్నారా.. అయితే డోర్నకల్ నియోజకవవర్గంకు పోవాల్సిందే.. డోర్నకల్ నియోజకవర్గం నుండి ఆరుసార్లు గెలిచిన ఎమ్మెల్యే రెడ్యానాయక్ 2009లో సత్యవతి రాథోడ్ చేతిలో ఓటమి చెందాడు. రెడ్యా 5సార్లు కాంగ్రెస్ నుండి గెలిచి బిఆర్‌ఎస్‌లోచేరి 2018లో జరిగిన ఎన్నికల్లో బిఆర్‌ఎస్ నుండి పోటి చేసి గెలిచాడు. సత్యవతి రాథోడ్ 2009లో టిడిపి నుండి పోటి చేసి రెడ్యాపై గెలిచినప్పటికీ అందులో ఉండకుండా బిఆర్‌ఎస్‌లో చేరి 2014లో బిఆర్‌ఎస్ నుండి పోటి చేసి రెడ్యాచేతిలోనే ఓటమి చెందింది. ఇద్దరు రాజకీయంగా బద్దశత్రువులు అయినప్పటికీ బిఆర్‌ఎస్ అధికారంలోకి రావడంతో రెడ్యాకు కూడా ఏదారి లేకపోవడంతో ఆయన కూడా బిఆర్‌ఎస్‌లోనే చేరినప్పటికి వీళ్లమద్యఉన్న వైరం చల్లారినట్లుగా లేదు. అయితే ఊహించని రీతిలో కెసిఆర్ సత్యవతిరాథోడ్‌ను ఎమ్మెల్సీని చేసి ఆపై గిరిజన మంత్రిని కూడా చెయ్యడం దీంతో ఇంకా అంతర్గత పోరు బాగానే పెరిగి నియోజకవర్గంలో జరిగే అనేక కార్యక్రమాలకు మంత్రిని పిలవక పోగా మంత్రికి అనుకూలంగా ఉన్నవారికి ఆహ్వానం ఉండదు. నియోజకవర్గంలో మంత్రి రెడ్యా వర్గాలుగా విడిపోయి క్యాడర్ ఉంది. బిఆర్‌ఎస్ అత్మీయసమ్మెళనం పేరుతో క్యాడర్‌కు తగ్గర కావడం కోసం ఈ అత్మీయసభలకు నియోజకవర్గంకు రాష్టపార్టీ ఒక ఇన్‌చార్జనీ కెటాయించడం పూర్తి సమాచారం ఎమ్మెల్యేకు ఉన్న అనుకూల వ్యతిరేక విషయాలను చెప్పడం జరుతుంది. అయితే ఈనెల 5న నియోజకవర్గంలోని అయ్యగారిపెల్లిగ్రామంలో జరిగిన అత్మీయసమ్మెళన సభలో రెడ్యానాయక్ అసక్తికరమైన చర్చకు తెరలేపాడు. ఈ నియోజకవర్గంలో తాను తప్ప మరెవ్వరు అబివృద్ధిచెయ్యలేదని చెబుతూ తనను 2009లో ఓడించి గెలిచిన అప్పట్టి ఎమ్మెల్యే నియోజవకర్గంలో కనీసం అంటే కనీసం ఒక్కబోరు పంపు ,ఒక్కకరెంటు స్థంభంకూడా వేయించలేకపోయిందని అప్పుడు అబివృద్ధి చెయ్యలేదని తాను ప్రతిపల్లెకు కావాల్సినఅన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చెయ్యడం వల్లనే 5వేలతో ఓడిపోతే మరల అదే అభ్యర్థిపై 20వేల ఓట్ల అదిక్యతతో గెలిచానని చెప్పాడు. రెడ్యాఒకవిదంగా పేరు చెప్పకపోయినా 2009లోగెలిచింది సత్యవతిరాథోడ్.ప్రస్తుతం ఇద్దరు ఒకేపార్టీలోనే ఉన్నారు.

ఒకరు మంత్రి మరొకరు ఎమ్మెల్యే ఇప్పుడు అవసరంలేని విషయంనే ముందుకు తేవడం అంటే కావాలనే నేరుగా సత్యవతి రాథోడ్‌పైననే రెడ్యా విమర్శలు చేశాడు .సత్యవతి తాను ఎమ్మెల్యేగా ఉన్నసమయంలో ఏలాంటి అబివృద్ధి చెయ్యకపోగా కనీసం ఒక్కబోరు పంపును కూడా వెయ్యించలేని ఏమ్మెల్యేను గెలించారు. అందుకు బోరుపంపు కరెంటు స్థంభం కూడా వెయ్యించలేకపోయింది కానితాను మాత్రం అభివృద్ధి చేసి చూపించా అది రెడ్యానాయక్‌అంటే. రెడ్యా మంత్రి మద్యవైరుద్యం సద్దుమణిగేటట్లుగా కన్పించడంలేదు. మంత్రి ఎక్కడా రెడ్యాకు వ్యతిరేకంగా బహిరంగంగా మాట్లాడినదాఖలాలు లేవు కాని రెడ్యానాయక్‌మాత్రం 2009విషయంను ముందుకు తెచ్చి నేరుగా సత్యవతిపై విమర్శలు కొనసాగించాడు.గతంలో కూడా గుండ్రాతిమడుగు గ్రామంలో ఒక కార్యక్రమం జరిగిదే అందులో రెడ్యా అనుచరుడు కొరివి మండల బిఅర్‌ఎస్ అద్యక్షుడు మంత్రి సభావేదికపై ఉన్నందుకే వెంటనే అద్యక్ష పదవినుండి తొలగించి మరొకరిని నియమించాడు. తన అనుచరులు ఎవ్వరైనా మంత్రితో మాట్లాడినా వేదికలు పంచుకున్నా ఇదే హెచ్చరికగా సూచనచేసినట్లుఅయ్యింది, ఈ నియోజకవర్గంలో మంత్రి రెడ్యా విడివిడిగానే కార్యక్రమాలు కొనసాగిస్తారు. 5న జరినఅత్మీయసభకు కొరివి జడ్‌పిటిసికి అహ్వానం అందలేదని అందుకే పోలేదనే ప్రచారం ఉంది ఈ జడ్‌పిటిసి మంత్రికి మద్దతుదారుడుకావడంవల్లనే పిలుపురాలేదు. ఈ సభలోనే నేరుగా సత్యావతి అభివృద్ధిచెయ్యలేదని ఒకవిమర్శఅయితే ఇదే సభలో రెడ్యా ఎవ్వరిని ఉద్దేశించి అన్నాడో ఏమోగాని పార్టీలో ఇంటిదొంగలు ఉన్నారు పార్టీ పేరుచెప్పుకుని లక్షలు సంపాదించిన వారే తనను ఓడించడానికి కుట్రలు చేస్తున్నారని చేసిన అరోపణలు అన్ని అబ్జర్వర్ ముందే చెప్పాడు,మొత్తాని బోరు పంపు ఒక్క కరెంటు స్థంభకూడా వెయ్యనిది మాత్రం సత్యవతిరాథోడ్ పైననే చేసిన విమర్శ అనేది స్పష్టం. ఎమ్మెల్యే రెడ్యాచేసిన అరోపణలు నియోజకవర్గంలో దుమారంనే లేపాయి వారం గడిచినా నలుగురు చేరిన ప్రతిచోట బోరుపంపు, కరెంటు స్థంభంపైననే అసక్తికరంగా చర్చజరుతున్నది.

# కేంద్రంపై పోరులో వెనక్కి తగ్గేలేదు

## -మండల పార్టీ కన్వీనర్ కృష్ణారెడ్డి

**చెన్నారావుపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

రైతుల పక్షాన నిలిచి కేంద్రంపై పోరాడేందుకు వెనక్కి తగ్గేదే లేదని బీఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి అన్నారు. ఉపాధిహామి పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలంటూ చేపట్టిన పోస్టు కార్డు ఉద్యమం మండలంలోని బాపునగర్ జల్లి, లింగగిరి గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో రైతులు, రైతు కూలీలు, మహిళలు కార్యకర్తలు నాయకులతో కలిసి పోస్టు కార్డులను ఆయా పోస్టు పెట్టెల్లో వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ఉపాధి హామి పథకాన్ని నీరుగార్చేందుకు కుట్ర పన్నుతుందన్నారు. రైతులు, కూలీలకు ప్రయోజనం చేకూరే ఈ పథకాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ఇందుకు ఎంతటి ఉద్యమాలు చేసేందుకైనా తాము సిద్దంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బానోతు పత్తినాయక్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండి రఫి, అమీనాబాద్ సొసైటి చైర్మన్ మురహరి రవి, క్లస్టర్ ఇంచార్జిలు కేతిరి వీరారెడ్డి, తూటి శ్రీనివాస్, కంది కృష్ణచైతన్య, తొగరు చెన్నారెడ్డి, బోడ భద్రునాయక్, నాయకులు, లింగం నాయక్, పరకాల రాజన్న, మేగ్యానాయక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.





### ఖాదర్‌పేటలో....

ఖాదర్‌పేట గ్రామంలో గ్రామ సర్పంచ్ అనుములు కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించగా రైతుబంధు మండల కన్వీనర్ బుర్రి తిరుపతి ముఖ్య అతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొనకటి రాజు, యూత్ అధ్యక్షులు పెండ్లి రాజశేఖర్, పెంతల బుచ్చిరెడ్డి, అరిగెల రాజు, సింగిరెడ్డి సాయిలు, పెండ్లి కుమారస్వామి, సింగిరెడ్డి మల్లయ్య, ఇనుగాల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### నెక్కొండలో....

మండలంలోని సూరిపల్లి, అమీన్‌పేట, చిన్న కోర్పోల్ గ్రామాలలో నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉపాధిహామి పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని డిమాండ్ చేస్తూ పోస్టర్ కార్డుల ద్వారా జాతీయ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సందేశాన్ని పంపి నిరసన వ్యక్తం చేసినట్లు గ్రామ రైతులు ప్రజాప్రతినిధులు. ఈ కార్యక్రమంలో నెక్కొండ ఎంపిపి జాటోతు రమేష్‌నాయక్, బిఆర్ఎస్ పార్టీ నెక్కొండ మండల అధ్యక్షులు సంగాని సూరన్న, జడ్పిటిసి సరోజహరికిషన్‌నాయక్, మాజీ వైస్ ఎంపిపి సారంగపాణి, బొల్లెబోయిన వీరస్వామి, గుంటుక సోమన్న, మండల నాయకులు భద్రయ్య, గ్రామ సర్పంచ్‌లు గీత భాస్కర్, గిరకపాటి హనుమంతరావు, వెంకట్‌రెడ్డి, ఎంపిటిసిలు ఉపసర్పంచ్‌లు వార్డు సభ్యులు సొసైటి డైరెక్టర్లు పాల్గొన్నారు.

### దుగ్గొండిలో....

జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గోపాలపురం, మల్లంపల్లి, బొబ్బిరోనిపల్లి గ్రామాల్లో ఉత్తర యుద్దం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఉత్తరాలను పోస్టు ఆఫీసులో వేసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామి పథకానికి నిధులు తగ్గించి కూలీలకు రేట్లను తగ్గించడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామి పథకంపై సవితి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, సర్పంచ్‌లు నీలం పైడయ్య, శంకేషి శోభ కమలాకర్, ముప్పారపు ఎల్లయ్య, చందుగౌడ్, కోటి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు



**చెన్నారావుపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

పదో తరగతి వార్షిక పరీక్షలు మండలంలో మంగళవారం ప్రశాంతంగా ముగిసాయి. ఈ ఏడాది ప్రభుత్వ ఆదేశాల మేరకు పదో తరగతి వార్షిక పరీక్షలు ఈ నెల 3 నుండి ప్రారంభం కాగా కేవలం 6 సబ్జెక్టులకు ఒక్కో పేపర్ చొప్పున పరీక్ష నిర్వహించారు. మండలంలో చెన్నారావుపేట హైస్కూల్, అమీనాబాద్ పాఠశాలలో పరీక్షా కేంద్రాలు నిర్వహించారు. రెండు రోజుల అనంతరం పలు చోట్ల పేపర్ లీకేజి వ్యవహారం బయటపడటంతో పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా 144 సెక్షన్ అమలు చేశారు. తహసీల్దార్, ఎస్ఐ, ఎంపిలో ఆధ్వర్యంలో నిత్యం ప్రహారా కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అల్లరి మూఖల నుండి కాని ఇతర అపరిచిత వ్యక్తులు కాని కేంద్రాల వైపు రాకుండా తగిన చర్యలు తీసుకున్నారు. ఎట్టకేలకు పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు, ఇన్విజిలేటర్లు ఊపరిపీల్చుకోగా విద్యార్థులు ఎంతో సంతోషంతో పరీక్షా కేంద్రాల నుంచి బయటికి వచ్చారు.

### దుగ్గొండిలో....

పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. మండల కేంద్రం పాఠశాలలో, మల్లపల్లి పరీక్షా కేంద్రాల్లో పదో తరగతి విద్యార్థులకు ఎలాంటి అవక తవకలు జరగకుండా ఏర్పాట్లను చేశారు. పరీక్షా కేంద్రాల్లో పోలీసుల పర్యవేక్షణలో గట్టి బందోబస్తు నిర్వహించడంతో పాటు ఎంపిడివో కృష్ణప్రసాద్, ఎంఆర్వో సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో పూర్తి ఏర్పాట్లను నిర్వహించారు.

## వడదెబ్బతో వ్యవసాయ కూలీ మృతి

**దుగ్గొండి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

వడదెబ్బతో వ్యవసాయ కూలీ మృతిచెందిన సంఘటన స్వామిరావుపేల్లి గ్రామంలో మంగళవారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన ముప్పారపు సారయ్య(70) అనే కూలి కాలకృత్యాలు ముగించుకొని రోజువారిగా వ్యవసాయ కూలి పనులకు వెళ్లారన్నారు. కూలీ పనులు చేస్తున్న క్రమంలో ఎండ తీవ్రతరం కావడంతో అస్వస్థతకు గురయ్యాడన్నారు. వెంటనే వాంతులు విరేచనాలు కావడంతో ఆసుపత్రికి తరళిస్తున్న క్రమంలో మార్గ మధ్యలో మృతిచెందారన్నారు. ఇతనికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారన్నారు. బాదిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఉరి వేసుకొని యువకుడు మృతి

**కేసముద్రం, ఏ ప్రిల్ 11, ప్రభాతవార్త**



మండలంలోని పిక్లా తండాకు చెందిన గుగులోతు కృష్ణ (19) అనే యువకుడు మంగళవారం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన ప్రకారం గుగులోతు లచ్చు కుమారుడైన కృష్ణ వరంగల్‌లోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. ఇటీవల ఇంటర్ వార్షిక పరీక్షలు రాసి నాలుగు రోజుల క్రితం ఇంటికొచ్చిన కృష్ణ మంగళారం ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేరాలు-దారుణాలు



## మతిస్థిమితం లేని గుర్తుతెలియని వ్యక్తి మృతి

**బచ్చన్నపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**



ఫామాయిల్ తోటలో మతిస్థిమితం లేని గుర్తుతెలియని శవం కనిపించిన సంఘటన మంగళవారం బచ్చన్నపేట మండలకేంద్రంలో ఆస్పత్రి వెనుకాల జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బచ్చన్నపేట ప్రభుత్వ ఆస్పత్రి వెనుకగల ఫామాయిల్ తోటలో ఒంటిపై బట్టలు లేకుండా మతిస్థిమితం లేని గుర్తుతెలియని వ్యక్తి (35) మృతిచెందాడని తెలిపారు. ఇట్టి వ్యక్తి మతిస్థిమితం కోల్పోయి రహదారుల వెంట సంచరిస్తూ అడుక్కునేవాడని స్థానికులు తెలిపారు. సంఘటన స్థలానికి ఎస్ఐ నవీన్‌కుమార్ చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తంజనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కాల్‌నాయక్‌తండాలో బలగం సినిమా ప్రదర్శన



**చెన్నారావుపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

మండలంలోని కాల్‌నాయక్‌తండా గ్రామంలో సోమవారం రాత్రి బలగం సినిమాను ప్రదర్శించారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ బాదావత్ రజిత వీరన్న నాయక్ ఆధ్వర్యంలో సినిమాను ప్రదర్శించగా తండావాసులు అధిక సంఖ్యలో తరళివచ్చి సినిమాను వీక్షించారు. ఇందుకు తండావాసులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## జయముఖిలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ




**చెన్నారావుపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

స్థానిక ముగ్ధుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో టెక్నో జిట్స్ 2023 వాల్ పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. కళాశాలలో ఈ నెల 27 నుంచి ప్రారంభమయ్యే సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించే కార్యక్రమానికి సంబందించిన వాల్ పోస్టర్లను కళాశాల డైరెక్టర్ డాక్టర్ వాహిణిదేవి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫేసర్ జానకి, వైస్ ప్రిన్సిపాల్ డా. పి.శ్రీనివాసరావు, కళాశాల యాజమాన్యం శంకర్‌రెడ్డి, అకాడమిక్ డీన్ హమీద్‌పాషా, రజినికుమార్, జవహార్, రామకృష్ణ, వరుణ్, పున్నంచందర్ తదితరులు పాల్గొన్నారు.




## స్థలం మంజూరుకు ప్రతిపాదనలు పంపించండి

**-జిల్లా పంచాయతీ అధికారిణీ ఆశాలత**

*కాటారం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*



మండలంలోని ప్రతాపగిరి గ్రామ పంచాయతీ పరిధిలో జిల్లా పంచాయతీ అధికారిణీ ఆశాలత మంగళవారం పర్యటించారు. ఈసందర్భంగా ప్రతాపగిరి పంచాయతీ నూతన భవన నిర్మాణం కొరకు ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా మంజూరైన నిధులతో పనులు చేయుటకు అటవీ స్థలంలో అభ్యంతరం ఉన్నందున అటవీ అధికారులతో చర్చించి స్థలం మంజూరు కోసం జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపాలని పంచాయతీ కార్యదర్శి షగీర్‌ఖాన్, అటవీ శాఖ అధికారులకు డిపిఓ ఆశాలత సూచించారు. ఈకార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఆర్.ఉపేంద్రయ్య, పిఆర్ ఏఈ అశోక్, అటవీ శాఖ రేంజ్ అధికారి వి.మధుబాబు, సర్పంచ్ గుంటి లక్ష్మీ, యంపిటీసీ మహేష్ రవీందర్ రావు, పంచాయతీ కార్యదర్శి షఫీర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## హద్దులు నిర్ణయించిన స్థలంలో నిర్మాణాలు చేపట్టరాదు

**-జిల్లా పంచాయతీ అధికారిణీ ఆశాలత**

*కాటారం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని శిఖం భూమిలో సీసీ రోడ్డు నిర్మాణం చేస్తున్నట్లుగా వచ్చిన ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరిశీలించినట్లు జిల్లా పంచాయతీ అధికారిణీ ఆశాలత తెలిపారు. ఇరగేషన్(ఐబి) శాఖ వారు హద్దులు నిర్ణయించిన స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని పంచాయతీ రాజ్ ఏఈ అశోక్, పంచాయతీ కార్యదర్శి ఈర్నాల ఉమాదేవికి ఆదేశాలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో వారితో పాటు ఎంపిపి పంతకాని సమ్మయ్య, తాసీల్దార్ జివాకర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి ఆర్.ఉపేంద్రయ్య, పిఆర్, ఇరిగేషన్ ఏఈలు, సర్వేయర్, ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఈర్నాల ఉమాదేవి, గ్రామ ప్రజలు ఉన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

*మహాముత్తారం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*



తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పక్కల రాజబాబు ఆధ్వర్యంలో మహాముత్తారం మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా విద్యార్థులకు మిఠాయిలను పంచి జ్యోతిరావు పూలే చేసిన సేవల గూర్చి వివరించారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మావోయిస్టుల ఆకర్షణకు గురి కావద్దు..

**-మహాముత్తారం ఎస్ఐ దాసరి సుధాకర్**

**-మద్దిమడుగులో కమ్యూనిటీ కాంటాక్ట్**

*మహాముత్తారం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*



మావోయిస్టుల ఆకర్షణకు గురై జీవితాలను నాశనం చేసుకోవద్దని మహాముత్తారం(అడవి ముత్తారం) ఎస్ఐ దాసరి సుధాకర్ మద్దిమడుగు గుత్తికోయలకు సూచించారు. మండలంలోని మద్దిమడుగులో గల గుత్తికోయ గూడెంలో ఎస్ఐ సుధాకర్ సివిల్, సిఆర్‌పిఎఫ్ బృందంతో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారి పిల్లలతో మమేకమై తినుబండరాలను పంపిణీ చేశారు. గుత్తికోయల ప్రజల జీవన విధానాన్ని వారి సమస్యలను, బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితో సమావేశమై మాట్లాడారు. ఏఒక్కరూ కూడా మావోయిస్టుల ప్రలోభాలకు గురై తమ కుటుంబాలను ఆగం చేసుకోవద్దాన్నారు. మావోయిస్టులు అడవి బాట పట్టి చేసిందేమి లేదని, ఇప్పటికే వారి ఆరోగ్యాలు సరిగ్గా లేవనే సమాచారం మావద్ద ఉందని అన్నారు. కావున ఆకలి, దూపకు, కుటుంబీకులు, బంధువులకు అందరికీ దూరంగా ఉంటూ అడవుల్లో నిద్రలేమితో ఉండి సాధించేది ఏమి లేదని కావున తమ కుటుంబాల బాగోగుల కోసం అందరూ సన్మార్గంలో నడుస్తూ పిల్లలను విద్యావంతులను చేసి గొప్ప ప్రయోజకులుగా తీర్చిదిద్దుకొని ఊహించని ఎత్తుకు ఎదుగాలని కోరారు. ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందివ్వాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, అంతేగాకుండా వారికి తగిన పారితోషికం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎస్ఐ సుధాకర్‌తో పాటు సివిల్ పోలీసులు, సిఆర్‌పిఎఫ్ జవాన్‌లు, గుత్తికోయ గూడెం ప్రజలు ఉన్నారు.

## నేడు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సమావేశం

*కాటారం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా నేడు ఉత్సవ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు కాటారం మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మంత్రి మధు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన పౌరులందరూ హాజరుకావాలని కోరారు. నేడు ఉదయం కాటారం మడలంకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో ఉత్సవ కమిటీ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు మంత్రి మధు వివరించారు.

## నేడు మైనార్టీ రుణాల యూనిట్‌లకు ఇంటర్వ్యూలు

*కాటారం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*

మండల పరిషత్ కార్యాలయంలో మైనార్టీ కార్పోరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు నేడు 11గంటలకు ఇంటర్వ్యూలను నిర్వహించనున్నట్లు కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తుదారులు ఇంటర్వ్యూకు హాజరయ్యే ముందు మైనార్టీ సర్టిఫికేట్, ఇన్‌కమ్, ఆధార్, రేషన్ కార్డు తీసుకొని రావాలని తెలిపారు. అలాగే దరఖాస్తుదారులు 21సంవత్సరం నుండి 55సంవత్సరంల లోపు వారై ఉండాలని కోరారు. యంపిడిఓ, తహశీల్దార్, బ్యాంక్ మేనేజర్, మండల పంచాయతీ అధికారిలతో కూడిన కమిటీ ఆధ్వర్యంలో దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు యంపిడిఓ తెలిపారు. కావున అర్హులైన దరఖాస్తు చేసుకున్న వారు సమయానుకూలంగా ఇంటర్వ్యూలకు హాజరు కావాలని తెలిపారు.

# పూలే ఆశయాలు స్ఫూర్తిదాయకం

**-కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య**

*కాటారం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*



మహాత్మా జ్యోతిరావు పూలే నవతరానికి ఆదర్శప్రాయుడని, వారి ఆశయాలు నేటికి స్ఫూర్తిదాయకమని కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య అన్నారు. కాటారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తీపి పంపకాలు చేసుకున్నారు. ఈసందర్భంగా ఎంపిపి సమ్మయ్య మాట్లాడుతూ..కులం పేరుతో తరతరాలుగా అణచివేతకు గురైన దళిత, బడుగు, బలహీనవర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు, గొప్ప సంస్కర్త జ్యోతిరావు గోవిందరావు పూలే అని కొనియాడారు. 1873లో సత్యశోధక్ సమాజ్ స్థాపించి ఎన్నో సేవలు అందించారన్నారు. కార్మికుల హక్కుల కోసం కూడా పోరాడారని అన్నారు. మహిళల హక్కుల కోసం పనిచేసిన గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మంత్రి మధు, బహుజన నాయకులు, కార్యాలయ ఉద్యోగులు అశోక్, విక్రమ్, ఏపిఓ ఎన్.వెంకన్న, విద్యానాథ్, రవళి, రాజబాపు, రమేష్ తదితరులు ఉన్నారు.



**బిఎస్‌పి ఆధ్వర్యంలో :** కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి అంబేద్కర్ కూడలిలో మహాత్మా జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలను బహుజన సమాజ్ పార్టీ కాటారం మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి అతిథులుగా బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జ్ కందుగుల రాజన్న, నియోజకవర్గ అధ్యక్షుడు రామిళ్ల రాకేష్‌లు హాజరై మాట్లాడారు. పూలే సమాజంలోని అంటరానితనం అనే రుగ్మతలను పారద్రోలడానికి పూలే అని, నేటి యువకులు పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కుల లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందించాలని విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని పూలే భావించారన్నారు. కార్యక్రమంలో కేవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్, బిఎస్‌పి పలిమెల మండల అధ్యక్షుడు కలుగూరు వెంకట్, కాటారం సెక్టార్ అధ్యక్షుడు బీరెల్లి మహేష్, నాయకులు జాడీ భాస్కర్, చిట్యాల నాని తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో జ్యోతిరావుపూలే జయంతి



__ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :__

బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, సామాజిక కార్యకర్త జ్యోతిరావుపూలే జయంతిని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అధ్యక్షతన నిర్వహించగా ప్రిన్సిపల్ జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే సామాజిక అభ్యున్నతికినిరంతరం పాటుపడిన వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**-పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో..:**

మహాత్మా జ్యోతిరావుపూలే సాధనకోసం అందరుకృషి చేయాలని డాక్టర్ సంగాని మల్లేశ్వర్ కోరారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకుని పూలే ఆశయ సాధన సమితి (పాస్) ఆధ్వర్యంలో హన్మకొండలోని టీబీ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కేయూ జర్నలిజం విభగాధిపతి డా.సంగాని మల్లేశ్వర్, ఆచార్య వల్లూరి రామచంద్రం హాజరై ఆయన చిత్రపానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. కార్యక్రమంలో సహా కాకతీయ యూనివర్శిటీ ఆచార్యులు తాడూరి శాస్త్రీ, డాక్టర్ రవి.డా.సునీత, డా.వంగాల సుధాకరన, విద్యార్థి సంఘం నాయకులు బొట్ల మనోహర్, బండిగా రాకేష్, నీలం ప్రనూప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**- పింగిళి ప్రభుత్వ కళాశాలలో పూలే జయంతి..:**

పింగిళి ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావుపూలే జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొ.బి.చంద్రమౌళి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే చేసిన సేవలను కొనియాడారు. అనంతరం చరిత్ర విభాగాధిపతి డాక్టర్ బి.సుమలత మాట్లాడుతూ పూలే గులాంగిరి అని పుస్తకాన్ని రచించి వలసవాదం బానిసత్వానికి వ్యతిరేకంగా ప్రజలలో విద్య సాంస్కృతిక చైతన్యాన్ని నింపారనితెలిపారు. కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి.రామకృష్ణారెడినడ, ఎకాడమిక్ కోఆర్డినేటర్ డా.డి.పార్వతి, అధ్యాపకులు విజయ, రాధిక, లలిత, కుమారస్వామి విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళల జీవితాల్లో అక్షర జ్యోతిని వెలిగించిన జ్యోతిరావుపూలే

__సంగెం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :__



మహిళల జీవితాల్లో అక్షర జ్యోతిని వెలిగించిన ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావుపూలే అని సంగెం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గుండేటి కితాబిచ్చారు. మహాత్మా జ్యోతిరావు బాపూలే జయంతి ఉత్సవాన్ని జ్యోతిరావుబాపూలే సంఘం సంగెం మండల ప్రధాన కార్యదర్శి, జర్నలిస్ట్ కోడూరు వెంకట్‌గౌడ్ ఆధ్వర్యంలో పూలేజయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బాబు, పూలే చిత్రపానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా బాబు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే అని దేశంలోనే మొదటిసారిగా మహిళల జీవితాల్లో అక్షర జ్ఞానాన్ని నింపి మహిళల జీవితాన్ని మార్చిన మహాయోధుడు పూలే అని ఆయన కొనియాడారు. కోడూరి వెంకట్‌గౌడ్, గుండేటి లవకుమార్, ఆగపాటిరాజ్‌కుమారన, మునుకుంట్ల మోహన్, సీసీ రాజయ్య, యం.శేఖర్, పి.రాజశేఖర్, పీసీ కుమార్, ఎం.ఏలియా, ప్రవీణ్,బాబు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీణ వర్గాల ఆశా జ్యోతి మహాత్మ జ్యోతిరావుపూలే

__ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:__

బడుగు బలహీణ వర్గాల ఆశా జ్యోతి గొప్ప సంఘ సంస్కర్త మహాత్మజ్యోతిరావుపూలే అని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మజ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ బడుగు బలహీణ వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావుపూలే ఆశయాలను సమాజంలోని ప్రతి ఒక్కరు కొనసాగించాలని అన్నారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు బంక సరళ, జిల్లా ఐఎన్‌టియూసి చైర్మన్ కూర వెంకట్, బ్లాక్ అధ్యక్షుడు పల్లకొండ సతీష్, జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షుడు వీరన్న, నాయకులు బొంత సారంగం, నల్ల సత్యనారాయణ, ఇప్ప శ్రీకాంత్, గుంటి స్వప్న, దేశిని ఐలయ్య, మాడిశెట్టి సతీష్, కల్వచర్ల కృష్ణ, డివిజన్ అధ్యక్షులు ఎస్‌కుమార్, మహమ్మద్ తాళ్లపల్లి సుధాకర్, పాల్గొన్నారు.

## ఓరుగల్లులో బిజెపి నిరుద్యోగ మార్చ్

**- హాజరుకానున్న బిజెపి ర్రాష్ట అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్**

__ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:__

ఈ నెల 15వ తేదిన హనుమకొండ నగరంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎంపి బండి సంజయ్‌కుమార్, ఇతర జాతీయ నాయకులు చేపట్టనున్న నిరుద్యోగ మార్చ్ సందర్భంగా హనుమకొండ హంటర్ రోడ్డులోని వేద బంక్వేట్ హాల్‌లో బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురావు రావు పద్మ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నిరుద్యోగ మార్చ్, తదితర కార్యక్రమాల యొక్క వివరాలు తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ మంత్రి డా. విజయరామారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాటం చేసిన యువకులకు బిఆర్ఎస్ ప్రభుత్వం మొండి చేయి చూపిందన్నారు. రాష్ట్రంలో ఏ పరీక్ష జరిగిన లీకేజీలే... గతంలో కూడా లీకేజీ చేసి అమ్ముకున్నట్లు వార్తలు వచ్చాయి. లీకేజికి కారణమైన బోర్డును రద్దు చేయకుండా మళ్లీ వాళ్ల హయాంలోనే పరీక్ష పెడుతారట. నిట్ విచారణ పూర్తి కాకముందే ఇది ఇద్దరి వ్యక్తుల మధ్య తప్పిదం అని కేటిఆర్ ఎలా అన్నారన్నారు. టీఎస్పీఎస్సీ అంశాన్ని మర్చిపోవడానికి కొత్త కొత్త అంశాలు తెరమీదికి తేస్తున్నారన్నారు. 15 ఏప్రిల్ 2023న కేయు ఎస్డీఎల్‌సీఇ నుండి హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వరకు నిరుద్యోగ మార్‌చ బిజెపి చీఫ్ బండి సంజయ్‌తో పాటు ముఖ్య నాయకులందరు పాల్గొంటారన్నారు. మంత్రి కేటిఆర్‌ను బర్తరఫ్ చేసి పరీక్ష రాసి విద్యార్థులకు లక్ష రూపాయల పరిహారం చెల్లించాలన్నారు. 13న హోటల్ హరిత కాకతీయలో మేధావులతో రౌండ్ టౌబుల్ సమావేశం, 14న అంబేద్కర్ రాజ్యాంగం కాపాడుకుందాం మా ఉద్యోగాలు మాకు కావాలని అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు దేశిని సదానందంగౌడ్, కొండి జితేందర్‌రెడ్డి, రిటైర్డ్ టీచర్స్ అండ్ ఎంప్లాయిస్ సెల్ రాష్ట్ర నాయకులు ప్రభాకర్, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు కేతిరెడ్డి విజయలక్ష్మి, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షులు పుల్యాల రవీందర్‌రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారాయణ, జిల్లా కార్యలయ కార్యదర్శి చల్లా జైపాల్‌రెడ్డి, ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు నర్మెట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.







## కేయూలో ఘనంగా మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి

__ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :__



విద్యతోనే వివక్ష నిర్మూలన సాధ్యం అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ సెమినార్ హాల్‌లో విశ్వవిద్యాలయ బీసీసెల్ సంచాలకులు డాక్టర్ బి.నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన 197వ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. గొప్ప దార్శనికుడు ప్రగతిశీల భావ వ్యక్తి మహాత్మా జ్యోతిరావుపూలే అనికొనియాడారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, డీన్ ఆచార్య కె.విజయబాబుతోపాటు విశ్రాంత ఆచార్యులు ఆచార్య పి.కృష్ణమాచారి మాట్లాడారు. అంతకుముందు దూరవిద్య కేంద్రం ప్రాంగణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ప్రభుత్వ పాలనశాస్త్ర విభాగంలో ఎల్లయ్యకు డాక్టరేట్

__ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :__



కేయూ ప్రభుత్వ పాలనశాస్త్రం పరిశోధక విద్యార్థి ఓరుగంటి ఎల్లయ్యకు డాక్టరేట్‌ను ప్రధానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొ.పి.మల్లారెడ్డి ప్రకటించారు. ఎల్లయ్య సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ఇన్ తెలంగాణ స్టేట్ - ఎస్టడీ ఆన్ సానిటరీ వర్కర్స్ ఆఫ్ కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ అనే అంశంపై విభాగ రిటైర్డ్ అసోసియేట్‌ప్రొ. టివి.సుజాతకుమారి పర్యవేక్షణలో తనపరిశోధనను పూర్తిచేశాడు. నర్సింగాపూర్‌గ్రామం చందుర్తి మండలం రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఎల్లయ్యకు డాక్టరేట్ ప్రధానం చేసినందర్భంగా సహా పరిశోధకులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

## నష్టపోయిన రైతుల అభ్యంతరాల స్వీకరణ

__పర్వతగిరి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త__



నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవేలే భూములు కోల్పోతున్న చింత నెక్కొండ, ఎనుగల్లు గ్రామాల రైతులకు నష్టపరిహారం అందించే విషయం గురించి ఎనుగల్లు గ్రామ రైతు వేదికలో కార్యక్రమంలో ఆర్‌డీవో వరంగల్ రైతులు, నష్టపరిహారం గురించి వివరించి బాధిత రైతులు నుండి అభ్యంతరాలు స్వీకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మేడం జడ్పిటిసి, పర్వతగిరి, ఏనుగల్లు గ్రామ సర్పంచ్ చింత నెక్కొండ గ్రామ సర్పంచ్, ఎంపిటిసిలు, రైతు సమన్వయ సమితి ఎనుగల్లు గ్రామ అధ్యక్షులు వీఆర్‌ఏలు పాల్గొన్నారు.




# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు

నర్సంపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వంజాల రాము ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొని పూలమాల వేసి నివాళులర్పించి ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య ప్రధాత, స్త్రీ జాతి విద్యాభివృద్ధికి పాటుపడినటువంటి గొప్ప వ్యక్తి. విద్య ద్వారానే మూఢనమ్మకాలు సమాజంలో నాగరికత పెరిగి ప్రపంచ దేశాలతో పోటీపడే తత్వం ఉంటుందని అభివృద్ధి కూడా జరుగుతుందని జయంతి వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదిర్శ రేసు శ్రీనివాస్, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు, నర్సంపేట రూరల్ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, రూరల్ ప్రధాన కార్యదర్శి ముత్తినేని వెంకన్న, మల్లంపల్లి సర్పంచ్ మరియు దుగ్గొండి మండల అధ్యక్షులు చుక్క రమేష్, వరంగల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కంభంపాటి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయులు జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దాం..

మహనీయులు జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోరబోయిన కుమారస్వామి అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. సీపిఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోరబోయిన కుమారస్వామి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే లాంటి మహనీయులు ఎన్నో త్యాగాలు చేసి సాధించిన ఎన్నో హక్కులను నేటి పాలకులు మెజార్టీ ప్రజలకు దక్కకుండా చేస్తున్నారు. ప్రైవేటీకరణ, ప్రపంచీకరణకు పాలకుల దోపిడి తోడై ప్రజల మధ్య మరింత అసమానతలు పెరిగిపోతున్నాయి. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి, హన్మకొండ శ్రీధర్, అనంతగిరి రవి, పట్టణ నాయకులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, ఏనుగుతల నరేష్, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, యాకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**పలు దళిత సంఘాల ఆధ్వర్యంలో....**

దళిత సంఘాల ఆధ్వర్యంలో అంగడి సెంటర్



పార్కు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్, కౌన్సిలర్లు గంప సునిత, దార్ల రమాదేవి, పాషా, బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి డ్యాగల శ్రీనివాస్, ఎంఆర్పిఎస్ పార్టీ నాయకులు ప్రణయ్‌దీప్‌మాదిగ, లక్ష్మీనారాయణ, ఆచార్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జీజుల సాగర్, ఎర్రబోయిన శ్రీకాంత్, రాజశేఖర్, జనగాం కుమారస్వామి, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ గంప రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

**ఎబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో....**

కేఎస్సార్ పబ్లిక్ స్కూల్‌లో ఎబిఎస్ఎఫ్, యూఎస్ఎఫ్ఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బొట్ల నరేష్, మొగిళి ర్ల సందీప్, శ్రీను, ప్రశాంత్, ప్రమోద్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోరెబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి, హన్మకొండ శ్రీధర్, అనంతగిరి రవి, పట్టణ నాయకులు గడ్డమీది బాలకృష్ణ, రాజు, ఏనుగుతల నరేష్, వజ్జంతి విజయ, స్వప్న, నాగమణి, యాకలక్ష్మి, అదేవిధంగా ఆచార్య డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీజుల సాగర్ జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించగా పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

**నెక్కొండలో.....**

మహనీయుల ఆశయాలే భవిష్యత్ తరానికి బాటలు భారత ప్రథమ సామాజిక తత్వవేత్త సమాన న్యాయ సత్యశోధకులు మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి ఉత్సవాల సందర్భంగా మంగళవారం పనికిర గుట్ట దగ్గర గుడిసెల సంఘం ఆధ్వర్యంలో మహనీయునికి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ నెక్కొండ మండల కార్యదర్శి ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ కందిక చెన్నా కేశవులు విచ్చేసి మాట్లాడుతూ అంటరానితనం కుల నిర్మూలన వ్యవస్థలతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయులు జ్యోతిరావు పూలే వారి ఆశయ సాధన కోసం మంగళవారం పనికిరగుట్ట దగ్గర గుడిసెల సంఘం ఆధ్వర్యంలో మహనీయునికి ఘనమైన నివాళులర్పించారు. 1873 సం.లో తన అనుచరులతో దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు పొందడానికి సత్యశోధకు సమాజ్ అనే సొసైటీని ఏర్పాటు చేసి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే ఈ సంస్థలో అన్ని కులాల మతాల ప్రజలను చేర్పించి సామాజిక సంస్కరణ ఉద్యమాలకు శ్రీకారం చుట్టినాడు ఆమహనీయుని ఆశయాలు కొనసాగించేందుకు నేటితరం తరం యువత అంతా ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోరండ్ల రామచందర్, మైదం యాకయ్య, సింగం వెంకటలక్ష్మి, కనుకుల సరిత, కడగండ్ల యాకయ్య, ఎండి ఫయాజ్, జమునబి, మీరాబి, ఏడ రాధిక, కనుకుల కలమ్మ, గోనె కళ్యాణి, తనకుల రాధిక, కనుకుల స్వప్న, సావిత్రి, కునమల్ల సకవరూప, కంకణాల సదమ్మ, ఏలమ్మ తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో....**

మండల కేంద్రం చెన్నారావుపేటలో మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. 197వ జయంతిని పురస్కరించుకొని బహుజన సమాజ్‌వాది పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు ఒంటి రాములు ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం నియోజకవర్గ అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి బుర్రి సాగర్, కోనాపురం ఉపసర్పంచ్ నర్సింహారాములు, జన్ను రవి, ఎద్ల రమేష్, శిరంశెట్టి రాజేందర్, మైదం దిలీప్‌కుమార్, గాదె బాబు తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....**

మండలంలోని మహాత్మగాంధీ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. జ్యోతిరావుపూలే బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిషలు కృషి చేశాడన్నారు. వారి ఆశయాలను కొనసాగించాలన్నారు. కాగా మండల కేంద్రంలో ఎబిఎస్ఎఫ్, ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో మహాత్మజ్యోతిరావుపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ జ్యోతిరావుపూలే ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్, ప్రభాకర్, రాజు, సుకుమార్, సోమారాణి, సురేష్, కోటి, బషీర్, కిరణ్, రమేష్, కర్ణాకర్, దేవేందర్, కృష్ణమూర్తి, సందీప్, సునిత, అనిత, ప్రదీప్, ప్రేమలత, కోమల తదితరులు పాల్గొన్నారు.

## ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయండి



నర్సంపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయండి అని ఏఐకేఎంఎస్ నాయకులు అన్నారు. న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం నర్సంపేట పట్టణంలోని న్యూ డెమోక్రసీ పార్టీ కా ర్యాలయంలో ఆ సంఘ నాయకులు పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశానికి సంఘం జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిళి ప్రతాపరెడ్డి, జిల్లా నాయకులు గట్టి కృష్ణలు మాట్లాడుతూ యాదాద్రి జిల్లా ఆలేరులో సంఘం మహాసభలు ఈ నెల 25,26,27 తేదీలలో జరుగుతాయని వారు తెలిపారు. మొదటి రోజైన 25వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు మండల పరిషత్ కార్యాలయ, ప్రాంగణం నుండి రైతు కూలీ ప్రదర్శన ప్రారంభమవుతుందని మధ్యాహ్నం రెండు గంటలకు బహిరంగ సభ జరుగుతుందని వారు తెలిపారు. ఈ సభకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే అచ్యుత రామారావు అధ్యక్షత వహిస్తారని ప్రధాన వక్తగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ప్రసంగిస్తారని వారు తెలిపారు. ఇతర వక్తలుగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రణధీర్ ఉపాధ్యక్షులు మామిడాల భిక్షపతి రాష్ట్ర సహాయ, కార్యదర్శులు గౌని ఐలయ్య బి. భాస్కర్‌లతో పాటు యాదాద్రి జిల్లా సంఘం అధ్యక్షులు కల్లెపు అడివయ్య న్యూడెమోక్రసీ పార్టీ ఆలేరు డివిజన్ కార్యదర్శి ఇక్కిరి అరుణోదయ లు ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు జక్కుల తిరుపతి, భోగి సారంగపాణి, ఇనుముల కృష్ణ భద్రాద్రి, బొమ్మగాని మల్లయ్య, సారయ్య, రాజేష్, చంద్రన్న, రవి, శంకరయ్య, ఏలోని తదితరులు సంఘం కార్యకర్తలు ఉన్నారు.

## రెండో విడత కంటి వెలుగు మీ ఇంటి వెలుగు అనే కార్యక్రమం ప్రారంభం



నర్సంపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

రెండో విడత కంటి వెలుగు మీ ఇంటి వెలుగు అనే కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రవేశపెట్టిన కంటి వెలుగు నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సూచన మేరకు మంగళవారం రామవరం గ్రామంలో సర్పంచ్ మరియు మండల ఫోరం ప్రెసిడెంట్ కోడారి రవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ విమల శంకర్, వార్డు సభ్యులు కిషన్ కుమారస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు విజేందర్, పంచాయతీ కార్యదర్శి వీరేశ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, ఎంపీపీ మోతే కళావతి పద్మనాభరెడ్డి, రైతు మండల కన్వీనర్ జేపాల్ రెడ్డి, జడ్పిటీసీ కోమల్ల జయమ్మ గోపాల్ రెడ్డి, గ్రామ ప్రజలు కరుణాకర్ రెడ్డి, డాక్టర్లు, ఏఎన్ఎం, సూపర్వైజర్లు, ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ యొక్క కంటి వెలుగు మంచి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డికి మా తరపున మా గ్రామ ప్రజల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరోగ్య మహిళా కార్యక్రమానికి విశేష స్పందన

చెన్నారావుపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



ఆరోగ్య మహిళా ప్రత్యేక కార్యక్రమానికి మహిళల నుండి తగిన స్పందన లభిస్తుందని వైద్యాధికారి డాక్టర్ సరోజ తెలిపారు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి మంగళవారం మహిళా ఆరోగ్య కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో కేవలం మహిళలకు మాత్రమే స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించి ఆరోగ్యంపై వారికి అవగాహన కల్పిస్తున్నారు. ఈ మేరకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం చేపట్టిన కార్యక్రమానికి మొత్తం 86మంది మహిళలు హాజరై వైద్య పరీక్షలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఇలాంటి అవకాశాన్ని గ్రామీణ ప్రాంతాల మహిళలు, యువతులు, బాలికలు వినియోగించుకోవాలన్నారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న వాహనాలు సీజ్

ఖానాపురం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



మండలంలోని అశోక్‌నగర్ గ్రామ శివారులోని దుసముద్రం చెరువులో అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్, జేసిబిని సీజ్ చేసి, నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పిట్టల తిరుపతి తెలిపారు. మత్తడి వద్ద నుండి పర్శనాయక్‌తండాకి మట్టిని చింత రంజిత్ ట్రాక్టర్ డ్రైవర్ మేరుగు రమేష్ జెసిబి డ్రైవర్‌లు అక్రమంగా తరలిస్తున్నట్లు వీరితో పాటు వాహనాల యజమానులు మామిడి చంద్రమౌళి, గోవిందు రాంబాబులపై కేసు నమోదు చేసి వాహనాలను తమ అదుపులోకి తీసుకున్నట్లు వారు తెలిపారు.

# గిరిజన యూనివర్సిటీకి మోక్షం ఎప్పుడో ..?

**-సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరిక రాహుల్‌నాయక్**



**ములుగు రూరల్, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో గిరిజన యూనివర్సిటీ దాదాపుగా ఆరు సంవత్సరాల క్రితం ఏర్పాటుకై జీవో జారీ చేసినప్పటికి ఇప్పటివరకు తరగతులు ప్రారంభం కావడానికి మోక్షం ఎప్పుడు లభిస్తుందోనని ములుగు నియోజకవర్గ ప్రజానీకంతో పాటు విద్యార్థి లోకం ఆలోచనలో పడిందని సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరం రాహుల్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూమి మరియు అటవీ భూముల సర్వే నెంబర్ 837, 53/1లలో 337 ఎకరాల భూమిని సేకరించి తరగతులు ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తే నల్లేరు మీద నడకవలె కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా సవతి ప్రేమ చూపిస్తూ యూనివర్సిటీ కొరకు ప్రతిపాదనలు పూర్తి అయినప్పటికి కొంతమంది వారి స్వార్థం కోసం ములుగు జిల్లాల్లో ఏర్పాటు చేయవలసిన యూనివర్సిటీని వేరే జిల్లాలకు తరలించే దిశగా శతవిధాల ప్రయత్నాలు చేస్తున్నారని తెలుస్తుంది. ఇటీవల భాజపా పార్టీ నాయకులు ములుగు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ .. తెలంగాణ ప్రభుత్వం అసలే కేంద్ర ప్రభుత్వానికి భూమిని అప్పజెప్పడం లేదని, అందుకే యూనివర్సిటి ఏర్పాట్లులో జాప్యం జరుగుతుందని చెప్పడం విడ్డూరంగా ఉందని, అలాంటి అవస్థవాలు మాట్లాడకూడదని, ఏది ఏమైనప్పటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచన చేసి వెంటనే జాతకం కావడానికి పరిస్థితులను ఆలోచించి తక్షణమే ములుగులో గిరిజన యూనివర్సిటి ప్రారంభించి తరగతులను కూడా ప్రారంభిస్తే నిరుపేద కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులు చదువలేక ఇబ్బంది పడుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఈ గిరిజన యూనివర్సిటీ ఉపయోగపడు తుందని, దయచేసి ఈ విషయాన్ని పై ప్రజలు, ప్రజానీకం, అధికారులు ఆలోచన చేసి రానున్న జూన్ మాసంలో జాకారంలోని వైటీసీ భవనంలో తరగతులు ప్రారంభించాలని కోరుతున్నారు.

# నిరుద్యోగులను దగా చేసిన తెలంగాణ ప్రభుత్వం

**-బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి**



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నిరుద్యోగులను దారుణంగా దగా చేసిందనీ బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పసర గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షులు మద్దినేని తేజరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా భాస్కర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.. ఈనెల 15న శనివారం సాయంకాలం 3 గంటలకు హనుమకొండలో జరిగే నిరుద్యోగ ర్యాలీలో మండలం నుండి అధిక సంఖ్యలో నిరుద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం యొక్క వైఫల్యాలను, టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ నందు 30 లక్షల మంది నిరుద్యోగులు నష్టపోయారు. కావున ప్రతి ఒక్కరికి లక్ష రూపాయల ఖర్చులు, లీకేజీ వ్యవహారంలో ముఖ్యమంత్రి తనయుడు కేటీఆర్ ని బర్తరఫ్ చేయాలని, సిట్టింగ్ జడ్జితో విచారణ, అన్ని పేపర్లపై లీకేజీపై సిబిఐ ఎంక్వయిరీ చేయాలని అన్నారు. ఈ డిమాండ్‌తో చేయు ర్యాలీ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు అండగా పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమానికి గోవిందరావుపేట మండలం నుండి అత్యధిక సంఖ్యలో నిరుద్యోగులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ తక్కళ్లపల్లి దేవేందర్‌రావు, ములుగు జిల్లా కార్యదర్శి కర్ర సాంబశివరెడ్డి, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు సురపనేని వెంకటసురేష్, రుద్రారపు సురేష్, కొత్త సుధాకర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మెరుగు సత్యనారాయణ, ఎడ్లనూరి రమేష్, బైరు మహిపాల్‌రెడ్డి, బూర్గుల చంద్ర మొగిలి, నరసయ్య, మల్లేశం, సమ్మయ్య, భావన, ఋషి తదితరులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా హనుమాన్ శోభా యాత్ర



**ఏటూర్‌నాగారం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం హనుమాన్ శోభాయాత్ర శోభాయమానంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాస్ రోడ్డు నందుగల హనుమాన్ దేవాలయం నుంచి హనుమాన్ మాలాధారులు, హనుమాన్ భక్తులు ఊరేగింపుగా బయలుదేరి నగర పురవీధుల గుండా అశేష జనవాహిని నడుమ హనుమాన్ విగ్రహ ఊరేగింపు ఒడ వాడలోని హనుమాన్ దేవాలయం వరకు శోభాయాత్ర కన్నుల పండుగగా జరిగింది. జై హనుమాన్, జై శ్రీరామ్ అనే నామ స్మరణలతో భక్తజనం పులకరించిపోయారు. స్వామివారి ఊరేగింపు సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ గురుస్వాములు,గీకురు రమేష్, గాడిచర్ల సాంబయ్య, అర్చకులు యల్లాప్రగడ నాగేశ్వరరావు శర్మ, సూర్యనారాయణ శర్మ, రాధా కృష్ణ శర్మ, మణి శర్మ, సుదర్శనస్వామి, సాయిబాబా ఆలయ కమిటీ మాజీ చైర్మన్ జాస్తి శ్రీకాంత్, పోగుల లక్ష్మీనారాయణ, చైతన్య యువజన సంఘం అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ధీనబాంధవ స్వామి, బచ్చు సత్యనారాయణ, అలువాల శ్రీనివాస్, కార్తీక్, కత్తెర శ్రీను, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు సతీష్, గుత్త రమేష్, కాళ్ల రామకృష్ణ, అలువాల శ్రీనివాస్, బ్రహ్మం, అంజన్న మాధారణ స్వాములు తదితరులు పాల్గొన్నారు

## ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మహాత్మజ్యోతిరావుపూలే జయంతి వేడుకలు




**గోవిందరావుపేట, ప్రభాతవార్త :** మండలంలోని పసరా ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో బీసీ సంఘాల నాయకుడు కంచర్ల కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీసీ సంఘాల రాష్ట్ర నాయకులు రవీంద్రచారి, ఎంఎస్‌పీ ములుగు జిల్లా ఇంచార్జ్ ఇరుగుపైడి, వివక్షత అంటరానితనం లేని సమాజ నిర్మాణమే జ్యోతిరావుపూలేకు మనమిచ్చే ఘననివాళి అని అన్నారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ పార్టీ కార్యాలయంలో పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిగ్గ జువీంద్రచారి మాట్లాడుతూ .. అణగారిన వర్గాలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చి చివరి వరకు ఆ వర్గాల ప్రయోజనాల కోసం పోరాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘ నాయకులు మడిపల్లి శ్యాంబాబు, మహజన సోషలిస్టు పార్టీ సీనియర్ నేత కంచర్ల కృష్ణప్రసాద్, తిక్క దుర్గారావు, పసుల సమ్మయ్య, తోకల రాంబాబు, మడిపల్లి వెంకటేష్, సుంచ యాకూబ్,ఇరుగు ఆజాద్, తదితరులు పాల్గొన్నారు.




## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**గోవిందరావుపేట, ప్రభాతవార్త :** గోవిందరావుపేట మండల కేంద్రంలోని పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మాట్లాడుతూ .. ఎమ్మెల్యే సీతక్క ప్రతి పేదవాని ఆరోగ్యం గురించి ఆలోచిస్తుందని అన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించి వారి ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులను వెంటనే అందించే విధంగా నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ చెక్కుల పంపిణీలు మండల కేంద్రానికి చెందిన మందాడి వీరారెడ్డి రూ.7500,కన్నె సాంబయ్య, రూ.26వేలు, సింగిరెడ్డి కమలమ్మ రూ.42వేలు, దాసరి అశోక్ రూ.12వేలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాంనాయక్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, పసరా సర్పంచ్ ముద్దబోయిన రాము, పాలడుగు వెంకటకృష్ణ, పెండెం శ్రీకాంత్, జెట్టి సోమయ్య, ఉపసర్పంచ్ బద్దం లింగారెడ్డి, జంపాల చంద్రశేఖర్, భూక్యా సుఖ్య, చెరుకుల సురేష్, రామచంద్రపు వెంకటేశ్వరరావు, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి



**వెంకటాపూర్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని వెంకటాపూర్ మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తీర్మానించారు. మండల కేంద్రంలో వారు సమావేశమై ఏప్రిల్ 11 తో ప్రొబేషనరీ పీరియడ్ పూర్తవుతుందని, ప్రొబేషనరీ పీరియడ్‌ను కూడా సర్వీస్ కాలంగా పరిగణించాలని వారు తెలిపారు. రాష్ట్ర సంఘం, జిల్లా సంఘం కార్యవరణ ప్రకటించడానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.

## జ్యోతిరావుపూలే ఆశయాలు స్ఫూర్తి దాయకం



**ఏటూర్‌నాగారం, ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు గండేపల్లి సత్యం ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ ములుగు జిల్లా ఇంచార్జి భైరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరై జ్యోతిరావుపూలే చిత్ర పటానికి పూల మాలలువేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జ్యోతిరావుపూలే నిమ్న జాతుల హక్కుల కోసం,స్త్రీల సాధికారత కోసం మరియు అణగారిన ప్రజల అభ్యున్నతి కోసం పాటు పడిన మహనీయుడని ఆయన ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తి దాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి ఈక మహాలక్ష్మీ, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పలక గంగ, యువ మోర్చ మండల అధ్యక్షులు వినుకొళ్ల చక్రవర్తి, కిషాన్ మోర్చ మండల అధ్యక్షులు ఎలేందర్, గిరిజన మోర్చ మండల అధ్యక్షులు కొప్పుల నవీన్, ఓబిసి మండల అధ్యక్షులు చిటమట శ్రీనివాస్,శక్తి కేంద్రాల ఇంచార్జి వావిలాల జనార్దన్, గద్దల ప్రణయ్, రాకేష్, రాజు, శ్రీను, పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**మహబూబాబాద్, ఏప్రిల్11, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని బిసిసంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మజ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను పురస్కరించుకొని మంగళవారం ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తో కలసి కలెక్టర్ శశాంక పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కె.శశాంక మాట్లాడుతూ.. విద్యతోనే సామాజిక రుగ్మతలు, సామాజిక అసమానతలు రూపుమాపొచ్చని గ్రహించి ఉపాధ్యాయురాలు అయిన సతీమణితో వాడవాడలా బాలికల కొరకు పాఠశాలలు నెలకొల్పి విద్యనందించి వారిని చైతన్యవంతులను చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. సమానత్వంతో మహిళల విద్యకు చైతన్యదీప్తి అని, వితంతు మహిళలకు బాసటగా నిలిచారన్నారు. గురుకులాలు ప్రవేశపెట్టి వెనుకబడిన తరగతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషిచేసిందన్నారు. తెలంగాణ సామాజిక చైతన్యవేదిక వ్యవస్థాపక అద్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ మాట్లాడుతూ.. సామాజిక దార్శనికుడు, మార్గదర్శకుడు జ్యోతిబాపులే అని కొనియాడారు. అణగారిన వర్గాల కోసం జీవితాన్ని దారపోసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. ఆదునిక భారతదేశంలో సామాజిక న్యాయం, మహిళ సాదికారిత ఉద్యమాలకు ఆద్యుడని, చదువులతోనే సమన్యాయం, అభివృద్ధి సాద్యమని నమ్మిన మహాత్ముడు జ్యోతిబాపులే అన్నారు. సమాజంలో అంటరానితనం పోవాలని, బడుగు బలహీన వర్గాలకు ఉన్నత వర్గాలతో సమాన అవకాశాలు లభించాలని, మహిళ విద్యాభివృద్ధికి కృషిచేసిన మహనీయుడని, సమాజంలో కులవ్యవస్థ నిర్మూలన, స్త్రీ,పురుషులకు సమాన హక్కుల కోసం ఎంతగానో పోరాడిన విప్లవ యొధుడు జ్యోతిరావు పూలే అని అభివర్ణించారు. నేటితరం అతని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, ఎఎస్‌పి చెన్నయ్య, బి.సి సంక్షేమ అధికారి నర్సింహస్వామి, సిడిపివో డెబోరా వివిధ సంఘాల నాయకులు కామ సంజీవరావు, సంద గోపి, గుండగాని వేణు, విజయలక్ష్మి, మహేందర్, తప్పెట్ల వెంకన్న, ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా ఎస్పి కార్యాలయంలో..**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో మహాత్మజ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్పి శరత్‌చంద్రపవార్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ.. బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడి సమసమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తిగా నిలిచిన మహాత్మ జ్యోతిరావు పూలే ఎందరికో ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, డిపిఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నలందా కళాశాలలో..**

జిల్లాకేంద్రంలోని నలందా డిగ్రీ కళాశాలలో మహాత్మజ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే గోప్ప సామాజిక సంఘసంస్కర్త అని, విద్యావేత్త అని సమానత్వం కోసం కృషిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వై.కృష్ణప్రసాద్, శంకర్, కృష్ణారావు, బుర్ర గోవర్ధన్, తిలక్, భద్రు, రవళిక విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే జీవితం అదర్శనీయం

## అడిషనల్ కలెక్టర్ వై.వి గణేశ్

## గ్రంధాలయ చైర్మన్ గోవింద్ నాయక్

## ములుగు జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి



**ములుగు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :**

మహాత్మ జ్యోతిబాపూలే జీవితం ఆదర్శనీయమని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వై.వి గణేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్‌లో మంగళవారం జ్యోతిబాపూలే 197వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతిలతో కలిసి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ నేటి తరానికి పూలే జీవితం అదర్శనీయమని అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చాడని, ప్రత్యేకంగా మహిళల విద్య కోసం కృషిచేశారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య పర్యవేక్షణలో ప్రభుత్వం ఆదేశాల మేరకు బీసీ స్టడీ సెంటర్ గురుకుల పాఠశాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు పారదర్శకంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి గ్రంధాలయంలో మహనీయుల జీవీతాల చరిత్ర పుస్తకాలను అందుబాటులో ఉంచేలా, గ్రూప్ వన్ గ్రూపు టూ పరీక్షల నిర్వహణ కోసం మన జిల్లాలో కోచింగ్ సెంటర్లు ఉచితంగా ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పాటుపడుతుందని తెలిపారు. జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాల్లో ముందున్నారంటే దానికి కారణం మహాత్మ జ్యోతిబాపూలే అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారి ఎస్. లక్ష్మణ్, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, యువజన క్రీడల అధికారి పీవీ రమణాచారి, కుల సంఘాల జేఏసి అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షులు ఆశాడపు దేవేందర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ గుగ్గిళ్ల సాగర్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరీ సభ్యులు జన్ను రవి, చంచు రవి తదితరులు పాల్గొన్నారు. కాగా జిల్లా కలెక్టరేట్‌లో ఇంచార్జీ కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆర్డీవో కార్యాలయంలో కె. రమాదేవి జయంతి వేడుకలు నిర్వహించారు.

# ‘ఆరోగ్య మహిళ’ను సద్వినియోగం చేసుకోవాలి

**కురవి, ఏప్రిల్11, ప్రభాతవార్త**

మండలంలోని మహిళలందరు ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి హరీష్‌రాజ్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని పిహెచ్‌సిలో ఆరోగ్య మహిళ కార్యక్రమ నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహిళలకు అవసరమయ్యే 8రకాల పరీక్షలను ఈ శిభిరంలో నిర్వహిస్తారని వాటిని మహిళలు తప్పకుండా చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూడి డియంహెచ్‌వో ఉమాగౌరి, వైద్యురాలు ఝాన్సి, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.





# మహాత్మాజ్యోతీ బాపూలే 196 వ జయంతి

**నడికూడ,ప్రభాతవార్త:**

మహాత్మ జ్యోతి బాపూలే 196 వ జయంతిని పురస్కరించుకొని నడికూడ మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మహేందర్ మహాత్మ జ్యోతి బాపూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నయాబ్ తహశీల్దార్ గిర్దావార్,మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండంలోని నర్సక్కపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ బీసి సంఘం,రైతు విభాగం అద్యక్షుడు వరికెల కిషన్‌రావు మహాత్మ జ్యోతి బాపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

## పాల్గొన్న ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి ఉత్సవాలలో భాగంగా వరంగల్ కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫిరెన్సు హాల్‌లో నిర్వహించిన వేడుకలకు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.తదనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సాంఘీక అసమానతలు రూపుమాపి, అణగారిన వర్గాల అభ్యున్నతి, మహిళా సాధికారతకు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్యే నరేందర్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కొనియాడారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ముఖ్యులు పాల్గొన్నారు.





# జ్యోతీరావు పూలే 197వ జయంతి వేడుకలు



**హసన్‌పర్తి ప్రభాతవార్త ఎఫ్రిల్ 11:**

హసన్‌పర్తి మండల కేంద్రంలో జ్యోతీరావు పూలే 197వ జయంతి వేడుకలు 55వ డివిజన్ కార్పోరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం జ్యోతీరావు పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ బడుగు బలహిన వర్గుల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతి రావు పూలే, అతని ఆశయాలను సమాజమలోని ప్రతి ఒక్కరు కొనసాగించాలని అన్నారు. మహాత్మా జ్యోతి రావు పూలే సామాజిక ఉద్యమకారుడని, గొప్ప సంస్కర్త అని, వెనుకబడిన, అట్టడుగు వర్గాల ప్రజల్లో వెలుగు నింపిన సామాజిక తత్వవేత్త అని అన్నారు. విర్యతోనే సుమాజిక అభివృద్ధి సాధ్యమని, అయన చూపిన బాటలోనే అందరు నడవాలని, కుల మతాల వ్యతిరేకంగా సమానత్వం కోసం పోరాడిన మహాత్ముని కృషి మరువ లేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగాల విక్టరీ బాబు, బండి రజిని కుమార్, గజాల గోవర్ధన్, రమేశ్, రాయకంటి సుధాకర్, నాతి రమేశ్, తోట రమేశ్, భార్గవ్ పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తలకు దగ్గర చేస్తున్న ఆత్మీయ సభలు

### రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు తెలపాలి

### తెలంగాణకు మోడీ ప్రభుత్వం చేసిన మోసాలను వివరించాలి

### రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి

### మాజీ ఉపముఖ్య మంత్రి ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



**వేలేరు ప్రభాతవార్త ఏప్రిల్ 11:**
రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఆత్మీయ సంభలతో కార్యకర్తలు నాయకులకు పార్టీకి దగ్గర అవుతున్నారని రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఉపముఖ్య మంత్రి వర్యులు స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పోడశ పల్లిలో నిర్వహించిన ఆత్మీయ సభలో వాఖ్యానించారు. ప్రతి పక్షాలు మూకుమ్మడిగా అధికార పార్టీపై అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని వాటిని తిప్పికొట్టే భాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందని తెలిపారు. ప్రతి పక్షాల దాడి ఒక్క కేసిఆర్, కెటిఆర్‌ల పై కాదని తెలంగాణ రాష్ట్ర ప్రజలపై రాష్ట్ర అభివృద్ధి పై జరుగుతుందని అన్నారు. బిజెపి తొమ్మిది ఏళ్ల పాలనలో రాష్ట్రానికి చేసింది ఏం లేదని మొన్న హైద్రాబాద్‌కు దేశ ప్రధాని వచ్చి తెలంగాణకు చేసింది ఏం లేదని ఈ విషయం రాష్ట్ర ప్రజలకు తెలియ జేయాల్సిన అంసరం ఉందని లేకుంటే ప్రతి పక్షాల దాడితో రాష్ట్రం అభివృద్ధికి దూరం అవుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 60 లక్షల మందికి రేషన్ బియ్యాన్ని ఇస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం 90లక్షల మందికి రేషన్ బియ్యాన్ని అందిస్తుందని తెలిపారు. మండలంలో ప్రతి ఎకరాకు నీళ్ల ఇచ్చే భాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని మండలంలో డబుల్ రోడ్లు సెంట్రల్ లైటింగ్ సిస్టం తెచ్చే గురుతర భాధ్యత మాదేనని అన్నారు. రానున్న గృహలక్ష్మి పథకం కింద నిరుపేదలైన ప్రతి ఒక్క కార్యకర్తకు ముందుగా ఇండ్లను మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో బిజెపికి అభ్యర్థులు లేరని కాంగ్రెస్ మునిగిపోయే పడవ లాంటిదని రాష్ట్రంలో ఏకైక బలమైన పార్టీ ఒకే ఒక్క బిఆర్ఎస్ పార్టీయేనని అన్నారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అప్పుడే రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వస్తుందని అన్నారు. ఘన్‌పూర్ నియోజవర్గంలో అభివృద్ధి పనులు చేసింది బిఆర్ఎస్ హయాంలోనే నని ఆగిన అభివృద్ధి పనులు త్వరలో పూర్తి చేయించే భాధ్యత తమదేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు గడప గడపకు చేరేలా చూడాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సమిష్టి కృషితో పార్టీ బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పిచైర్మన్ సుధీర్ కుమార్, ఎంపిపి సమ్మిరెడ్డి, జడ్పిటిసి చాడ సరిత విజేందర్ రెడ్డి, జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుండెడ్డి రాజేశ్వర్ రెడ్డి, చిల్పూర్ గుట్ట దేవాలయ చైర్మన్ శ్రీధర్ రావు, జిల్లా ఆత్మ చైర్మన్ కీర్తి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు మురిజె నర్సింగారావు, వైస్ఎంపిపి అంగోతు సంపత్, మండల సమన్వయ కర్తలు బిల్ల యాదగిరి, మల్కి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వివిద గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, గ్రామ శాఖ సభ్యులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# వెనుక బడిన తరగతుల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే

### టి.జీ.ఓ ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ ఎ.జగన్ మోహన్ రావు



**వరంగల్ ప్రభాతవార్త ఏప్రిల్ 11:**
వెనుక బడిన తరగతుల ఆధిపత్యం కోసం శతాబ్దాల క్రితమే ఉద్యమాలు చేసిన ఘనత మహాత్మ జ్యోతిరావు పూలేకు దక్కుతుందని టి.జో.ఓ ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ ఎ.జగన్ మోహన్ రావు అన్నారు. మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా ములుగు రోడ్డు చౌరస్తులోని మహాత్మ జోతిరావు విగ్రహానికి టి.జి.ఓ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారుఙ ఈ సందర్భంగా ఆయన మాట్లుడుతూ 150 సంవత్సరాల క్రితం పూలే వెనుక తరగతుల ప్రజానీకం కోసం ఉద్యమాలు చేసిన ఘనత, అణగారిన వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం చేకూరే దిశగా పోరాడిన వ్యక్తిగా కొనియాడారు. మహాత్మ జ్యోతి రావు పూలే సామాజిక ఉద్యమకారుడని, గొప్ప సంఘ సంస్కర్త అని, వెనుకబడిన, అట్టడుగు వర్గాల ప్రజల్లో వెలుగు నింపిన సామాజిక తత్వవేత్త అని అన్నారు. విద్యతోనే సామాజిక అభివృద్ధి సాధ్యమని, ఆయన చూపిన బాటలోనే అందరు నడవాలని, కుల మతాలకు వ్యతిరేకంగా సమానత్వం కోసం పోరాడిన మహాత్ముని కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో టి.జి.ఓ కార్యదర్శి డా.ప్రవీణ్ కుమార్, వరంగల్ కోశాధికారి నాగ నారాయణ, వెంకటేశ్వరరావు, యాఖ్జాని, సాయి రాజ్, రమేష్, రాజేష్‌కుమార్, శ్రీనివాస్ రెడ్డి, మల్లేశంలు తదితరులు సల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే

### వరంగల్ తూర్పు బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు

**వరంగల్ ప్రభాతవార్త ఏప్రిల్ 11:**
భరత మాత ముద్దు బిడ్డ, బడుగు బలహీన వర్గుల ఆశాజ్యోతి, అంటరానితనాన్ని రూపుమాపడనికి కృషి చేసిన సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే అని వరంగల్ తూర్పు బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే 197వ జయంతి సందర్భంగా నగరంలో ఏర్పాటు చేసిన వేడుకలకు ముఖ్య అతిధిగా పాల్గొని చిత్ర పటానికి పూల మాలాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సతీష్ బాబు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గుల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతి రావు పూలే, అతని ఆశయాలను సమాజములోని ప్రతి ఒక్కరు కొనసాగించాలని అన్నారు. మహాత్మా జ్యోతి రావు పూలే సామాజిక ఉద్యమకరుడని, గొప్ప సంస్కర్త అని, వెనుకబడిన, అట్టడుగు వర్గాల ప్రజల్లో వెలుగు నింపిన సామాజిక తత్వవేత్త అని అన్నారు. విద్యతోనే సమాజిక అభివృద్ధి సాధ్యమని, అయన చూపిన బాటలోనే అందరు నడవాలని, కుల మతాల వ్యతిరేకంగా సమానత్వం కోసం పోరాడిన మహాత్ముని కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మరుపల్లి రవి, అడెపు నగేష్, సముద్రాల పరమేశ్వర్, ఒంటెల ప్రసాద్, వీరేందర్ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఎస్సి పరీక్షల పర్యవేక్షణలో అధికారులు



**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 11:**
టీఎస్ మోడల్ స్కూల్ పదవ తరగతి పరీక్ష కేంద్రంలో మండలాధికారులు పర్యవేక్షించారు. మంగళవారం రోజున మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లోని పదో తరగతి పరీక్ష కేంద్రాలైన జడ్పిహెచ్ఎస్ బాయ్స్ ఉన్నత పాఠశాల టిఎస్ మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రలో మండల అధికారి ఎంపిడివో ఎల్.భాస్కర్ ముల్కనూర్ ఎస్సై మహేందర్, ఆర్.ఐ నరసింహ నాయక్, మేజర్ గ్రామపంచాయతీ పంచాయతీ సెక్రెటరీ పూర్ణచంద్ర రావు, మేజర్ గ్రామపంచాయతీ పంచాయతీ సెక్రెటరీ పూర్ణచంద్ర రువు, పోతిన్ సిబ్బంది రెవెన్యూ అధికారులు పర్యవేక్షించారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 11:**



జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు మండల కేంద్రం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల ఉత్సవ కమిటీ చైర్మన్ మాడుగుల అశోక్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు నిర్వహించగా ఎంపీపీ జక్కుల అనిత రమేష్ స్థానిక సర్పంచ్ మాడుగుల కొమురయ్య ముఖ్యయఅతిథిగా హాజరై చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని మొట్టమొదటిసారిగా మహిళలకు విద్యాభ్యాసం వితంతు పునర్వివాహం సమానత్వం ఏకత్వం కోసం కాకుండా లింగ వివక్షతను వ్యతిరేకించిన మొట్టమొదటి మహాత్ముడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ నాయకుడు ద్యాగల సారయ్య, మండల సమన్వయ సమితి కోఆర్డినేటర్ లాజరస్, అప్పని పద్మ బిక్షపతి, చేప్యాల ప్రభాకర్, బిఆర్ఎస్ ముల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరం సదానందం, రేజనిగుంట్ల బిక్షపతి, డా.ఎజలాపురం తిరుపతి, గుడి కందుల రాజు, అంబాల చక్రపాణి, రాజేష్ నాయక్, బాబన్న తదితరులు పాల్గొన్నారు.

# మహత్మ జ్యోతిరావుపూలే జయంతి ఉత్సవాలు

**ప్రభాతవార్త– పోచమ్మమైదాన్:**
వరంగల్ బిజెపి పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గ ఉపాధ్యక్షులు జన్ను అనిల్, మహిళా కన్వీనర్ సోమలక్ష్మి ఆధ్వర్యంలో దేశాయిపేట సీకేఎం కాలేజ్ దగ్గర మహత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. మహత్మజ్యోతిరావుపూలే విగ్రహానికి పూలు పూలమాలలు వేసి వారు దేశానికి చేసిన సేవా, త్యాగం, గుర్తు చేసుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ ఇంచార్జి పుష్పిత లయ, వరంగల్ తూర్పు మహిళా కన్వీనర్ సోమలక్ష్మి, మండల మహిళా కన్వీనరన జన్ను నీలిమ, సుమలత, వరంగల్ తూర్పు కార్యదర్శి ఆకారపు శ్రీకాంత్, 39వ డివిజన్ నాయకులు మాదాసి రాజు, రమేష్, పవన్, కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి ఉత్సవాలు

**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 11:**
మండల కేంద్రంలో మహాత్మా జ్యోతి రావు పూలే 197 జయంతి వేడుకలను ఘనంగా ఉత్సవాలు కమిటీ నిర్వహించారు. మండలం లోని దామేర గోపాల్ పూర్ గ్రామలనే కాకుండా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో తాసిల్దార్ ఎంపిడిఒ. కార్యాలయాల్లో చిత్ర పటానికి ఎం.ఆర్.పి.ఎస్ దళిత సంఘాల నాయకులు గ్రామ ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మహేందర్. రాష్ట్ర నాయకులు సాతురి వెంకన్న మాదిగ సాతూరి చంద్రమౌళి అంబేద్కర్ సంఘం జిల్లా ఇంఛార్జి మ్యాకల. జిల్లా అధ్యక్షులు అంబాల ఆనంద్ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు ఆర్య రా, కార్తీక్ మాజి సర్పంచ్ శ్రీనివాస్ నరేష్ సాహు గొడిషాల వినయ్ గౌడ్. రాజు రావి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా వ్యాప్తంగా ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు

**జనగామ టౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**
మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా బాలల పరిరక్షణ విభాగం జనగామ జిల్లా ఆధ్వర్యంలో బాలసదనం జనగామలో మహాత్మా జ్యోతిరావుపూలే జయంతివేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బేటి బచావో బేటీ పడావోరాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈసందర్భంగా జ్యోతిభా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జ్యోతిబాపూలే సేవలను కొనియాడారు. కులవ్యవస్థను రూపు మాపుటకు ముఖ్యంగా ఆడపిల్లలు చదువుకు నేందుకు ఎంతగానో కృషి చేశారన్నారు. సమాజంలో నిస్సహాయ స్థితిలో ఉన్న వారికి చేయూత అందించి ఆపదలో ఉన్నవారికి చిన్న సాయం చేసినా వారికి అది ఎంతో ఓదార్పు నిస్తుందన్నారు. సమాజంలో చదువు సంస్కారం తో మంచి విలువలను కలిగి ఉండాలని సూచించారు. జిల్లా సంక్షేమ అధికారిణి జయంతి మాట్లా డుతూ నేటి బాలలే రేపటి పౌరులని, సమాజంలో సంఘసంస్కర్తలు చేసినకృషి అమోఘమైనదని వారి సేవలను స్మరించుకుంటు వారిని ఆదర్శంగా తీసుకోవాలని, బాగా చదువుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ ఉప్పలయ్య, మెంబర్ కవిత, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎల్.రవికాంత్, ప్రొటెక్షన్ ఆఫీసర్ స్వప్నరాణి, సోషల్ వర్కర్ ప్రణయ్, సూపరింటెండెంట్ వేరొనిక,స్రవంతి, సుమతి, కృష్ణవేణి, సిబ్బంది పాల్గొన్నారు.

**–స్టేషన్‌ఘన్‌పూర్‌లో..**
మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి గాదెశ్రీధర్ మాదిగ అధ్యక్షతన డివిజన్‌కేంద్రంలోని బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌చార్జి చాడ ఏలియ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళుర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా లోకానికి ఆయన చేసిన సేవలు మరువరానివని గుర్తుచేశారు. కార్యక్రమంలో జిల్లా స్వేరో నాయకుల ఇస్రం శ్రీనివాస్,కాంగ్రెస్‌ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నలిమెల ఏలియా, బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు గుండె మల్లేశం, ఎంఎస్‌పీ నియోజకవర్గ కో ఇన్‌చార్జి మంద శ్రీనివాస్, బీఆర్‌ఎస్ సోషల్‌మీడియా ఇన్‌చార్జి మారపాక ప్రశాంత్, అనిల్‌కుమార్, రవి, కొమురయ్య పాల్గొన్నారు.

**– బీఎస్‌పీ ఆధ్వర్యంలో..**
మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకల్లో భాగంగా మంగళవారం బీఎస్‌పీ ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో వందమంది రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ తాళ్లపల్లి వెంకటస్వామి పండ్లు పంపిణీచేసి మాట్లాడారు. బహుజనులను



విద్యావంతులుగా చేయడం కోసం బరోడా మహారాజునే ఒప్పించి ఉచిత విద్యా వైద్య సదుపాయాలు కల్పించిన మహనీయుడు పూలే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బహుజన్ సమాజ్‌పార్టీ రాష్ట్ర మైనార్టీ మాజీ కన్వీనర్ డాక్టర్ స్టీఫెన్ అరికిల్ల సీనియర్ నాయకులు నల్ల రమేష్, గాదెఅశోక్, ఎన్‌ఎస్‌యు జిల్లా ఇన్‌చార్జి మదారపు విజయ్, నియోజకవర్గ అధ్యక్షులు మొకేనాపెల్లి చక్రపాణి, జీడి యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

**– పాలకుర్తిలో...:**
అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను పాలకుర్తిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పూలే జయంతి సందర్భంగా బీసీ సంక్షేమసంఘం శాఖా గ్రంథాలయంలో ఓబీసీ సెల్ బహుజన కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పులి గణేష్ సాంబయ్య, గ్రంథాలయ ఇన్‌చార్జి కమ్మగాని శ్రవణ్, చిట్యాల రామచంద్రం, సోమన్న మదార్, సుంకరి భిక్షపతి, కడుదూరి ప్రభాకర్, దొంగరి మహేందర్, శ్రీకాంత్, రాంమ్మోహన్‌రెడ్డి, సంపత్, సోమేశ్వర్, నిరంజన్, సంగివెంకన్న, శ్రీమాన్ సాయి సందీప్ పాల్గొన్నారు.

**– బచ్చన్నపేటలో..**
నాగిరెడ్డిపల్లి గ్రామంలో జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ భవాని శశిధర్‌రెడ్డి, హెచ్‌ఎం కేదారి మాట్లాడుతూ ఆ మహనీయుని జన్మదినం రోజు మనం పూలతో సత్కరించడం మన అదృష్టం అని పూలే గొప్పతనాన్ని వివరించారు. త్వరలోనే పూర్తయిన గద్దెమీద మహాత్మా జ్యోతిరావుపూలే సతీమణి సావిత్రిబాయి పూలే విగ్రహాలను దాతల సహాయంతో పూర్తి చేసి ఆవిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కేదార్, సెక్రటరీ రాధాకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీరాముల కనకయ్య, దుగ్యాని చంద్రయ్య, బొడికె చంద్రయ్య, బంగారి మహేష్, కంసాని ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలకేంద్రంలో జ్యోతిరావుపూలే జయంతిని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణసంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి తేలుకంటి శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మల్యాల బాలనర్సయ్య, ముదిరాజ్‌సంఘం మండల అధ్యక్షులు గిరబోయిన బాలసిద్దులు, మేదర సంఘం నాయకులు పిల్లి ఆంజనేయులు,



నాయీబ్రాహ్మణసంఘం పట్టణ అధ్యక్షులు తేలుకంటి మురళి, సురేష్, ఉదయ్, పద్మశాలీ సంఘ నాయకులు క్రాంతి, నాయకులు శంశీర్, మంగళంపల్లి కృష్ణమూర్తి, మైనార్టీసంఘం నాయకులు, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

**–రఘునాథపల్లిలో..**
మండలకేంద్రంలో మహాత్మాజ్యోతి రావు పూలే జయంతిని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పూలమాలవేసి కొవ్వొత్తులతో నివాళులర్పించి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి మహాజన సోషలిస్టు పార్టీ జనగామ జిల్లా కో ఇన్‌చార్జి జేరిపోతుల సుధాకర్ మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు కొయ్యడ మల్లేశ్ మాదిగ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సాయిరెడ్డి విజయభాస్కర్‌రెడినడ, పెండ్లిరంజిత్‌రెడ్డి, బీసీ సంఘం నాయకులు మైలారపు ఆంజనేయులు, రంగు శ్రీనివాస్‌గౌడ్, ఆరేళ్ల భిక్షపతి, గిరిజనసంఘం నాయకులు బానోతు భిక్షపతినాయక్, గుగులోతు కొమురెల్లి, మైనార్టీ నాయకులు మహ్మద్‌యాకూబ్, దళితనాయకులు తిప్పారపు రవీందర్, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లానాయకులు మచ్చ అబ్బయ్య, తాళ్లపల్లి ఎల్లయ్య, బద్దుల నాగేష్, శాగ రవి, మచ్చ ఎల్లేష్, గాదరి నర్సయ్య, చేపూరి ప్రభాకర్, గంగాధరి శ్రీనివాసన పాల్గొన్నారు.

**– కొడకండ్లలో..**
మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా ఎల్బీనగర్‌లో మంగళవారం ఆయన విగ్రహానికి రాష్ట్ర ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకన్న పూలమాలవేసి నివాలులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి వారి విద్యాభివృద్ధికోసం కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త మానవతావాది అని కొనియాడారు. కార్యక్రమంలో అందె రవికుమార్, బీఆర్‌ఎస్ రాష్ట్ర యువజన నాయకులు దాసరి మల్లేశ్, అందె వెంకటేష్ పాల్గొన్నారు.

**– దేవరుప్పులలో..**
భారతదేశానికి వెలుగు ప్రసాదించిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే అని ఎంపీపీ బస్వసావిత్రి మల్లేశం అన్నారు. మంగళవారం జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో జ్యోతిరావుపూలే చిరతపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, మండలపార్టీ యూత్ ఉపాధ్యక్షుడు మహ్మద్ యాకూబ్‌పాషా, కార్యాలయం సిబ్బంది చిందాల రవి, కారుపోతుల విజయలక్ష్మీ, బస్వనాగరాజు, శ్యాంసన్, బోనగిరి యాదగిరి, సోమయ్య పాల్గొన్నారు.

# గ్రామస్తులకు చేయూత అందించిన ఎమ్మెల్యే

**జఫర్‌గడ్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**
మండలంలోని తమ్మడపల్లి (ఐ) గ్రామానికిచెందిన గ్రామస్తులు పలువురు ఎంపీపీ రడపాక సుదర్శన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య కలుసుకుని తమ్మడపల్లి గ్రామంలో ఎవరైనా మరణించినప్పుడు బొందలగడ్డకు సమాధులు తవ్వే క్రమంలో అక్కడ ఉన్న భూమి గట్టిగా ఉండడంతో ఇబ్బందులు గురవుతున్నాయని ఎమ్మెల్యేకు తెలుపగా స్పందించిన ఎమ్మెల్యే సమాధులు తవ్వే డిగ్గింగ్ మిషన్ యంత్రాన్ని గ్రామస్తులకు ఉచితంగా అందచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, మండల కార్యదర్శి రడపాక రైమన్, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు రడపాక కనకయ్య, ఎస్ఎంసీ చైర్మన్ రవి, గ్రామ యూత్ అధ్యక్షులు సునీల్, దేవయ్య, ఐలయ్య పాల్గొన్నారు.



జనగామ వార్త



## సమసమాజ నిర్మాణంకోసం కృషిచేసిన మహానుభావుడు జ్యోతిరావుపూలే

**- జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
సమసమాజ నిర్మాణంకోసం కృషిచేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావుపూలే అని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. మంగళవారం మహాత్మా జ్యోతిరావుపూలే 197జయంతి కార్యక్రమాలను సూర్యాపేట రోడ్డులోని కెమిస్ట్రి భవన్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ శివలింగయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సమాజంలో అందరూ సమానంగా జీవించాలని, ఉన్నత విలువలు కలిగిన సమాజం కోసం ఎందరో మహానుభావులు కృషి చేశారని అందులో జ్యోతిరావుపూలే ఆశయాలు చాలా గొప్పవని, ఆయన చేసిన సంఘసంస్కరణలు చాలా ఉన్నాయని, తద్వారా ప్రస్తుత పరిస్థితుల్లో స్త్రీలకోసం అనేక చట్టాలు అమలులో జరుగుతున్నాయని స్త్రీలను సమాజంలో ఉన్నత విలువలతో జీవించేందుకు ఆయన కృషి చేశారని అన్నారు. స్త్రీలకోసం ప్రత్యేకంగా శ్రీవిద్య నిలయాలను ఏర్పాటుచేసి విద్యను అందించారని, సత్యశోధక్ సమాజం అనే నినాదంతో మార్పుకోసం అనేక ఉద్యమాలు చేసి భారత స్వతంత్ర ఉద్యమం కంటే ముందే ఆయన ఎన్నో సంస్కరణలు చేపట్టారని గుర్తుచేశారు. ఆయన అసలు పేరు గోవిందరావు పూలే మహాత్మా అని తెలిపారు. సమాజం అంటే సంఘం అని జ్యోతిరావుపూలే అన్నమాటలను ఆయన గుర్తుచేశారు. జిల్లాకేంద్రంలో ఆయన విగ్రహం ఏర్పాటుకు తనవంతుగా కృషిచేస్తానని మహాత్ముల జయంతి కార్యక్రమాలలో అన్ని కులాలకు సమాన గౌరవం దక్కేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, మార్కెట్ చైర్మన్ బాల్దెసిద్దిలింగం, వార్డుకౌన్సిలర్ అనిత తదితరులు పూలే చేసిన సంస్కరణల గురించి వివరించారు. కార్యక్రమంలో వివిధ కులసంఘాల నాయకులు సిద్దం శివకుమార్, వేముల బాలరాజు, బాల్నె వెంకటమల్లయ్య, జిల్లెల్ల గణేష్, నారోజు రామేశ్వరచారి, మేకపోతుల ఆంజనేయగౌడ్, ఆలేటి సిద్దిరాములు, నీల సుధాకర్, పోతుల యాదగిరి, సోమేశ్వర్ బీసీ సంక్షేమ అభివృద్ధి అధికారి బి.రవీందర్, తహసీల్దార్ రవీందర్, వడ్లకొండ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దబ్బగుంటపల్లిలో కంటివెలుగు ప్రారంభం

**బచ్చన్నపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**



మండలంలోని దబ్బగుంటపల్లి గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ముక్కెర కరుణాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ ప్రజలందరు కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కంటిపరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ స్వప్న, సెక్రటరీ శ్రీనివాస్, ఏఎన్‌ఎం మంజుల, ఉపసర్పంచ్ రాపాక రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇస్తాం



**ఐనవోలు, ఏప్రిల్11, ప్రభాతవార్త**

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి సాధిస్తుందని త్వరలో సొంత స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి దఫలవారీ గాఇండ్లు ఇస్తామని రాష్ట్ర పంచాయితీరాజ్‌శాఖ, గ్రామీణా భివృద్ధి, మంచి నీటి సరఫరాశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని పున్నేలు క్రాస్ రోడ్డు సమీపంలో గల సత్యం గార్డెన్‌లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పోలేపల్లి శంకర్‌రెడ్డి అధ్యక్షతన బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వాల పాలనలో ఉన్న పరిస్థితులను బిఆర్ఎస్ పరిపాలన తీరును బేరిజు చేసుకోవాలని సూచించారు. ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసి రైతులకు మేలు చేసే ప్రయత్నం చేస్తున్న తరుణంలో బిజెపి ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని ఎత్తివేసే కుట్ర చేస్తుందని మండిపడ్డారు. ఉపాధిహామీ కూలీలు పని చేసే ప్రాంతంలో కనీస వసతులు కల్పించడం లేదన్నారు. బోర్లు, బావుల వద్ద మోటార్లకు మీటర్లు పెట్టమని బిజెపి 30వేల కోట్ల ఆఫర్ ఇచ్చిన అందుకు కేసీఆర్ ఒప్పుకోలేదన్నారు. ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణంలో బిజెపి మూర్ఖులు చెప్పే మాయ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. రైతుల కళ్లల్లో ఆనందం నింపేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసి సాగు నీరు అందించడంతో పాటు 24గంటల ఉచిత కరెంటు, రైతు బీమా, రైతుబంధు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న మనసున్న గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్‌కొనియాడారు. ముందుగా పార్టీ శ్రేణులు, మహిళల కోలాటాల నడుమ డప్పు చప్పుళ్లతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే అరూరి రమేష్‌లకు ఘన స్వాగతం పలికారు. అనంతరం మహాత్మాజ్యోతి రావు పూలే జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి ఎమె మ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పట్ల చర్చ పెట్టాలి... ఎమ్మెల్యే అరూరి రమేష్‌గడిచిన తొమ్మిదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి పట్ల గ్రామాల్లో మహిళలు చర్చ పెట్టాల్సిన అవసరం ఉందని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌అన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో నియోజక వర్గ అభివృద్ధికి ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా రూ. వంద కోట్లు తెచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. కేంద్రం రాష్ట్రానికి ఏ విధంగా సహాయం అందించకపోగ ఇడిలు, ఐటిల పేరుతో ఇబ్బంది పెడుతున్నారని ఘాటుగా విమర్శించారు. గత ఎన్నికల సమయంలో నియోజకవర్గ పెద్ద జీతగానివలె పని చేస్తానని చెప్పానని అందుకు తగినట్టే అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నానన్నారు. ప్రజల కోసం పాలించే ప్రభుత్వం బిఆర్ఎస్...జడ్పీ చైర్మన్ మారెపెల్లి సుధీర్‌కుమార్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని జడ్పీ చైర్మన్ మారపెల్లి సుధీర్‌కుమార్ అన్నారు. సంక్షేమం, అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. ఆదర్శవంతంగా ముందుకు వెళ్తున్న తెలంగాణను చూసి ఓర్వలేని కొన్ని పార్టీల నాయకులు సీఎం కేసీఆర్ జైలుకు వెళ్తారని చెప్పిన వారే జైలుకు వెళ్లారని ఎద్దేవా చేశారు. చెడపకురా చెడేవు అన్న చందంగా బిజెపి నాయకుల తీరు ఉందని విమర్శించారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, ఎంపీపీ మార్నేని మధుమతి, వైస్ ఎంపీపీ తంపుల మోహన్, జడ్పీ కో-ఆప్షన్‌మెంబర్ ఉస్మాన్‌అలీ, నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్‌రావు, మండల నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## పూలే గొప్ప విద్యావేత్త సామాజిక తత్వవేత్త సంఘసేవకుడు

-మంత్రి దయాకర్‌రావు



**పాలకుర్తి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**

మహాత్మా జ్యోతిరావుపూలే గొప్ప విద్యావేత్త, సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు సంఘ సేవకుడని పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మహ్మాత్మాజ్యోతిరావుపూలే జయంతిని పురస్కరించుకుని పాలకుర్తిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులవివక్షపై ఆనాడే పోరాటం చేసిన మహానుభావుడు తాను చెప్పింది ఆచరించిన గొప్ప మనిషి పూలే అని కొనియాడారు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించాడని అందువల్ల స్త్రీలు విద్యావంతులు కావాలని నమ్మాడని ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ముందుగా తన భార్య సావిత్రిని పాఠశాలకు పంపించారని ఆయన తెలిపారు గురుకుల విద్య వ్యవస్థలో సాధిస్తున్న ఫలితాలు, జ్యోతిబాపూలే అందించిన స్ఫూర్తి ఫలాలే మహిళలకు విద్య, వైద్యం, రక్షణకోసం ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



**పాలకుర్తి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మొదటి విడత శిక్షణ పూర్తి చేసుకున్న మండలానికి చెందిన మహిళలకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు సర్టిఫికెట్లు, మిషన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బాగుపడితేనే కుటుంబం, గ్రామం, రాష్ట్రం, దేశం భాగుపడుతుందని, మహిళలు పారిశ్రామికంగా ఎదిగితే దేశం బాగుపడుతుందన్నారు. రూ. 5.10కోట్లతో ఈ కార్యక్రమాన్ని పాలకుర్తిలో ప్రయోగాత్మకంగా చేపట్టినట్లు మొత్తం పదివేల మందికి శిక్షణ ఇవ్వడం తన లక్ష్యం అన్నారు. మొదట విడతగా మూడువేల మందికి శిక్షణ ఇస్తున్నామని, ఒక్కో గ్రామంలో వందమంది మహిళలు శిక్షణ తీసుకోవాలని అన్నారు. శిక్షణ పూర్తయిన వారికి జూలై నుంచి వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామనానరరు. ఉద్యోగాలకు వెళ్లడం ఇష్టంలేనివారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, అందరికి శిక్షణ ఇచ్చే బాధ్యత తనదేనని మంత్రి తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేవిధంగా కృషిచేస్తానని, మీకు ఇచ్చిన మాట మీద నిలబడే మంచి మనుషులు మహిళలు అన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధిహామి పనుల్లో మహిళకు గాయం

**కొత్తగూడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

కొత్తగూడ మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన ఉపాధిహామి కూలీ మల్లెల వెంకటలక్ష్మి ఇంకుడు గుంతల పనులు చేస్తుండగా గడ్డపారజారి పడి ఎడమ చేతి బ్రొటనవేలు పక్కనే లోతైన గాయం అవ్వడంతో ఎఫ్ఏ రాజు, పంచాయతీ కార్యదర్శి సుమన్‌లు ఆమెను స్థానిక ప్రాథమి ఆరోగ్య కేంద్రంలో తరలించి చేతి గాయానికి ఎనిమిది కుట్లు వేసి చికిత్స చేయించారు. అనంతరం ఆమెను ఇంటి వద్దకు చేరవేశారు. ప్రభుత్వం ఉపాధి హామి చేసే చోట ఇలాంటి వసతుల ఉపాధి కూలీలు వాపోతున్నారు. ప్రభుత్వం గాయమైన వెంకటలక్ష్మిని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు





## అదనపు బ్యూటీకోర్సులు అందుబాటులోకి

- మానిటరింగ్ ఆఫీసర్ శ్రీనివాస్



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**

స్టేషన్‌ఘన్‌పూర్ మండలం నమిలిగొండ గ్రామ శివారున గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ మంగళవారం సందర్శించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ రేణుక అధ్యక్షతన ఏర్పాటు చేసిన మహాత్మాజ్యోతిరావుపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆడపిల్లలు చదువులో రాణించాలని పూలే పోరాటం చేశారని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు వేసవికాలం ఎండలో తిరగకుండా ఆసమయాన్ని ఏదో ఒక స్కిల్ నేర్చుకోవడానికి కేటాయించుకోవాలని సూచించారు. కళాశాలలో రాబోయే అకాడమిక్ సంవత్సరానికి అదనపు బ్యూటీ కోర్సులు అందుబాటులోకి రాబోతున్నాయని శ్రీనివాస్ వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## తాటికొండలో గౌడసంఘం గ్రామ కమిటీ ఎన్నిక

**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**



మండలంలోని తాటికొండ గ్రామంలో గౌడకుల పెద్దల సమక్షంలో నూతన గౌడసంఘం గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మంగళవారం జరిగిన ఈఎన్నికల్లో గౌడ సంఘం అధ్యక్షునిగా బొంగోని యాదగిరిగౌడ్, ఉపాధ్యక్షునిగా దేశిని రమేష్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా పొన్నం సతీష్‌గౌడ్, ముసిని రాజయ్యగౌడ్, బూరుగు ప్రసాద్ గౌడ్, దొమ్మాట గట్టయ్య గౌడ్, ఐలోని రాజు గౌడ్, కోరుకొప్పుల మహేందర్ గౌడ్, దుబ్బాక నాగరాజు గౌడ్, ఉమ్మగోని రాజుగౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా అధ్యక్షుడు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల సమస్యలు తీర్చడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన కులపెద్దలకు, గౌడ సంఘం సభ్యులందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## పట్టపగలే దొంగల బీభత్సం

**దేవరుప్పుల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**



దేవరుప్పుల మండలం మాధాపురం గ్రామంలో పట్టపగలే దొంగలు రెచ్చిపోయారు. గ్రామానికి చెందిన సుంకరి సోమయ్య అనే కుటుంబీకులు ఉపాధిహామీ పనికి వెళ్లిన తరువాత ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు ఇంట్లోకి చొరబడి రూ. 4లక్షలనగదు, మూడు తులాల బంగారం అపహరించారు. భూమి కొందామని దాచిపెట్టుకున్న డబ్బులుపోయేసరికి బాధితులు కన్నీరు మున్నీరయ్యారు. పోలీసులు గ్రామానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రిటైర్డ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

భూపాలపల్లి, ఎప్రిల్11, ప్రభాతవార్త




ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అద్యక్షులు కట్ట రాంచంద్రమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల అయిలయ్య డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగదు రహిత వైద్యం అన్ని వైద్యశాలల్లో పనిచేయాలని, కరువు భత్యం బకాయిలను వెంటనే చెల్లించాలని, 65 సంవత్సరాల నుండి అడిషినల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ చెల్లించాలని, ఆదాయం పన్ను నుండి మినహాయించాలని, ప్రతి నెల 1న పెన్షన్ చెల్లించాలని, 398 వేతనంతో పనిచేసిన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్‌లు ఇచ్చి పెన్షన్ బెనిఫిట్ కల్పించాలని, న్యూ పిఆర్‌సి 2023లో వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు

భూపాలపల్లి, ఎప్రిల్11, ప్రభాతవార్త



మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతిని పురస్కరించుకొని భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బీజేపీ ఓబీసీ మోర్చా ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్ర పటానికి ఓబీసీ జిల్లా అద్యక్షుడు దొంగల రాజేందర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ సమాజంకు, మహిళకు విద్య ప్రాముఖ్యత కోసం మానవ సమానత్వం కోసం అంటరాని తనం నిర్మూలన కోసం ఆగ్రవర్ణాల దోపిడికి వ్యతిరేకంగా పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బట్టు రవి, కంబాల రాజయ్య, మందల రఘునాధరెడ్డి, సూర మహిపాల్, నాంపల్లి కుమార్, కుంభం సమ్మయ్య, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పూలే ఆశయాలు నేటికి స్పూర్తిదాయకం

భూపాలపల్లి, ఎప్రిల్11, ప్రభాతవార్త




మహాత్మ జ్యోతిరావు పూలే నవతరానికి ఆదర్శప్రాయుడని, వారి ఆశయాలు నేటికి స్పూర్తిదాయకమని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ జే సురేందర్‌రెడ్డి అన్నారు. జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ ఎస్పీ శ్రీనివాసులు, ఏఆర్ అడిషినల్ ఎస్పీ శ్రీనివాస్, భూపాలపల్లి డీఎస్పీ రాములు, సీఐ జానీ నర్సింహులు, రాంనర్సింహారెడ్డి, పెద్దన్నకుమార్, రాజేశ్వర్‌రావు, సంతోష్, శ్రీకాంత్, ఆర్ఎస్ఐ సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## లారీ యజమానుల సమస్యను పరిష్కరిస్తా

భూపాలపల్లి, ఎప్రిల్11, ప్రభాతవార్త



లారీ యజమానుల సమస్యను త్వరలో పరిష్కరించటం జరుగుతుందని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం భూపాలపల్లి లారీ యజమానుల సంఘంకు చెందిన నాయకులు హైదరాబాద్‌లో ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డిని కలసి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. భూపాలపల్లి, గణపురం లారీ యజమానుల మద్య గత కొద్ది రోజులుగా నెలకొన్న సమస్యలపై వివాదం కొనకొంది. ఈ క్రమంలో ఇరు వర్గాల మద్య ఘర్షణ వాతావరణం నెలకొనగా, రెండు పోలీస్ స్టేషన్‌ల్లో పిర్యాదు చేసుకున్నారు. ఈనేపద్యంలో భూపాలపల్లి లారీ యజమానుల సంఘం ఆద్వర్యంలో నాయకులు ఎంఎల్ఎను కలసి సమస్యను వివరించారు. ఎంఎల్ఎను కలసిన వారిలో మేనం రాజేందర్, మాడా ప్రతాప్‌రెడ్డి, తుమ్మేటి రాంరెడ్డి, కొమ్మెర అశోక్, ఇంచర్ల రాజు, పులి వేణుగోపాల్‌గౌడ్, రొడ్డ రవీందర్, మేకల దశరథం, బానోత్ బాల్‌చంద్‌నాయక్, బేతు రమేష్, జనగాం శ్రీనివాస్, బండి వెంకటేశ్వర్లు, చల్ల ప్రభాకర్‌రెడ్డి, కాల్వ రాజగోపాల్‌రెడ్డి, తాళ్లపల్లి వెంకటస్వామి, గండి చిరంజీవి, చిత్తారి రాకేష్, బొంతల పైడి, చిర్ల బాపిరెడ్డి, రాకేష్ పాల్గొన్నారు.

## కేటికే ఓసీపీం2లో జయంతి వేడుకలు

కోల్‌బెల్ట్, ఎప్రిల్11, ప్రభాతవార్త



మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతిని పురస్కరించుకొని భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ02 ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గని మేనేజర్ బిక్షమయ్య, టీబీజీకేఎస్ నాయకులు ఏబూసి ఆగయ్య మాట్లాడుతూ సమాజంకు, మహిళకు విద్య ప్రాముఖ్యత కోసం మానవ సమానత్వం కోసం అంటరాని తనం నిర్మూలన కోసం ఆగ్రవర్ణాల దోపిడికి వ్యతిరేకంగా పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కాలేషా, నాయకులు సమ్మిరెడ్డి, చంద్రమౌళి, బడితెల సమ్మయ్య, కోడేపాక శంకర్, సుధర్శన్, కరీముల్లా, కృష్ణ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నేతకాని భీమ్ సైనిక్ దళ్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలను వేసి నివాళులర్పించారు. అనంతరం వారు చేసిన సేవల గూర్చి కొనియాడారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బౌతు రమేష్, జిల్లా నాయకులు దుర్గం భిక్షపతి, చల్లూరి మోహన్, రత్నాకర్, సెగ్గం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

భూపాలపల్లి, ఎప్రిల్11, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. ఎటువంటి అవాంచనీయమైన సంఘటనలు జరగకుండా పూర్తి స్థాయిలో పోలీసుల సహకారంతో పకడ్బందిగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి రాంకుమార్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 20 సెంటర్‌లలో 3651 మంది విద్యార్థులకు గాను 3647 మంది హాజరు కాగా నలుగురు మాత్రమే గైర్హాజరు అయినట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన పూర్తి ఏర్పాట్లు చేయటం జరిగిందని, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలు నిర్వహించటం జరిగిందని వివరించారు.



## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని మంజూర్‌నగర్‌లో గల భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని మంగళవారం యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు ముట్టడించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్ మాట్లాడారు. టిఎస్‌పిఎస్సీసినీ రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని నిరుద్యోగులను అనాథలను చేస్తూ కేటీఆర్ ప్యాకేజీ కుట్రతో నిరుద్యోగుల జీవితాల్లో మన్ను పోశారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాల్లో చీకట్లో నింపుతున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు తోట రంజిత్, శరణ్, కిషోర్, పృథ్వీరాజ్, ప్రసాద్, శ్రీనివాస్, శ్రీకాంత్, మహేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పూలే జయంతి వేడుకలు

మొగుళ్లపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ, ఎమ్‌జేపి పాఠశాలలో, సహ చట్టం రక్షణ వేదిక ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ మోటే ధర్మారావు, పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, సహ చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు, ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షుడు మంగళపల్లి శ్రీనివాస్‌లు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..అణగారిన, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన గొప్ప వ్యక్తి అని, సమసమాజ స్థాపనకు, సమాజ అభివృద్ధికి పాటపడిన మహోన్నతుడని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

**-ఏఐసిసి ఆదివాసి కాంగ్రెస్ వైస్‌చైర్మన్ బెల్లయ్యనాయక్**

మహబూబాబాద్, ఏప్రిల్11, ప్రభాతవార్త

బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తూ తన జీవితాన్ని దారపోసిన మహనీయుడు మహాత్మజ్యోతిరావు పూలే అని ఏఐసిసి ఆదివాసి కాంగ్రెస్ వైస్‌చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ అన్నారు. మహాత్మజ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణ ఓబిసి కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు లింగాల విరభద్రంగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శుద్రులు విద్యకు దూరంగా, మహిళలు సమాజానికి దూరంగా నెట్టివేయబడిన కాలంలో వారు విద్యావంతులు కావాలనే పట్టుదలతో అనేక పాఠశాలలను స్థాపించి వారిని చైతన్యవంతులను చేశారన్నారు. మూడనమ్మకాలపై పోరాటం, వితంతు పునర్వివాహం చట్టం తీసుకరావడంలో ప్రధానపాత్ర పోషించారన్నారు. తన జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకట్‌నాయక్, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, వెన్నమల్ల వెంకటస్వామి, తిప్పర్తి శ్రీధర్, పుణ్యపూర్తి మల్లయ్య, తేజావత్ శంకర్, బోడ రవి, నరేష్, బాలు, లాలు పాల్గొన్నారు.



# సిఐటియు ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు

మరిపెడ, ఏప్రిల్11, ప్రభాతవార్త

మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకంగా సాగే పోరాటంలో యువత కలిసిరావాలని, ఐక్య ఉద్యమాలతో బిజెపి మతోన్మాదాన్ని తిప్పికొడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలు ఈ దేశానికి ఎంతో అవసరం అని సిఐటియు మహబూబాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్‌లు అన్నారు. మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి ఉత్సవాలను మండలంలోని లోక్యతండాలో సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో మనువాదుల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీలపై నిరంతర దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయన్నారు. ప్రగతిశీల శక్తులు ఏకమై ఫాసిజంపై ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య, కాగితపు రాంబాబు, ధరావత్ వెంకన్న, బానోత్ మల్సూర్, మురళి, మాలకొండయ్య, వెంకన్న, కామెండ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



**-కెవిపిఎస్ ఆధ్వర్యంలో..**

మహాత్మజ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అణగారిన వర్గాల కోసం పూలే చేసిన త్యాగం ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. ఆయన ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నా లచ్చయ్య, పెద్దబోయిన వీరబాబు, తప్పెట్ల విజయ్, వినయ్, చింత వెంకటేష్, నందిపాటి నవీన్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణకు వెళ్లేవారికి ఏర్పాట్లు చేయాలి

మహబూబాబాద్, ఏప్రిల్11, ప్రభాతవార్త

ఈ నెల 14న హైద్రాబాద్‌లో జరిగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొనేందుకు జిల్లా నుండి వెళ్లేవారికి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. జిల్లాలో 18బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సుదూర మండలాలకు ఒకరోజు ముందే బస్సులు చేరుకోవాలన్నారు. దగ్గరగా ఉన్నవారు 14న ఉదయం 4.30గంటలకు బస్సులు చేరుకునే విధంగా ఆర్టీఏ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దూరప్రాంతాల నుండి వేసే బస్సులకు తప్పనిసరిగా ఇద్దరు డ్రైవర్లను నియమించాలన్నారు. ప్రతి బస్సుకు ఇద్దరు నోడల్ అధికారులుగా ఉంటారని, జిల్లా మండలాధికారిగా ఒకరు, పోలీస్ అధికారి ఒకరు ఉంటారన్నారు. ప్రతి బస్సులో 50మంది సిటింగ్ కెపాసిటి వరకు పాసులు జారీ చేయాలని వారికి భోజన వసతి ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి బస్సులో ఓఆర్ఎస్ పాకెట్లు సిద్దంగా ఉంచాలని, త్రాగునీరు సంపూర్ణిగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాన్ని సజావుగా జరిగే విధంగా అధికారులు పర్యవేక్షిస్తూ విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు అభిలాషఅభినవ్, డేవిడ్, జెడ్పీసీఈవో రమాదేవి, ఆర్డీవోలు కొమురయ్య, రమేష్, అయాశాఖల అధికారులు సూర్యనారాయణ, సుధాకర్‌రెడ్డి, సన్యాసయ్య, దన్‌సింగ్, ఆర్టీఏ రమేష్‌రాథోడ్, ఆర్టీసీ డిపో మేనేజర్ విజయ్ పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను ఎంపిక చేయాలి



డోర్నకల్, ఏప్రిల్11, ప్రభాతవార్త

డోర్నకల్ మున్సిపాలిటీ కేంద్రంలో అభివృద్ది చేయడానికి నిధులు ఉన్నాయని పనులను ఎంపిక చేయాలని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ అబిలాషఅభినవ్ ఆదేశించారు. మంగళవారం మున్సిపాలిటీలో వివిధ అభివృద్ది పనులను పరిశీలించారు. అభివృద్ధికి సంబంధించి గుగూల్‌మ్యాప్‌ను తయారుచేయాలన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకొని ఏయే వార్డుల్లో ఏయే పనులు అవసరం ఉన్నాయో తెలుసుకొని వాటిని పూర్తిచేయాలన్నారు. సీసీరోడ్లు, సైడ్‌డ్రైనేజీల సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు కృషిచేయాలన్నారు. ఆమె వెంట కమీషనర్ శ్రీనివాసరావు, వైస్‌చైర్మన్ కోటిలింగం, మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు

డోర్నకల్, ఏప్రిల్11, ప్రభాతవార్త

మహాత్మజ్యోతిరావుపూలే జయంతి వేడుకలను సిఐటియు డోర్నకల్ మండలకమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు కార్యదర్శి చింత మౌనిక మాట్లాడుతూ.. బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మజ్యోతిరావుపూలే అని, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతోపాటు మహిళ అభివృద్ధికి కృషిచేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంధ్య, విజయ, శ్రీనివాస్, ఉపేంద్ర, వెంకన్న, వెంకట్‌రెడ్డి, కొండయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూలే జయంతి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్11, ప్రభాతవార్త

మండలంలోని అమనగల్‌లోని ప్రభుత్వ పాఠశాలలో మహాత్మజ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మండల వైస్‌ఎంపిపి ఎల్ది మల్లయ్య మాట్లాడుతూ.. సమసమాజ స్థాపనకు విద్య అనివార్యమని తెలిపి పేదరికంతో కొట్టుమిట్టాడుతున్న వారికోసం పాఠశాలలను ప్రారంభించి వారిలో చైతన్యాన్ని పెంపొందించారన్నారు. విద్యార్థులందరు మహనీయుల చరిత్రలను చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు జనార్ధన్, ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయులు జి.సత్యశంకర్, రమేష్, బాలాజీ, కారుపోతుల యుగేందర్, అరుణ, హైమ, కార్యదర్శి ఉపేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## అండగా ఉంటాం.. అధైర్యపడొద్దు

మహబూబాబాద్, ఏప్రిల్11, ప్రభాతవార్త



జిల్లా పోలీస్ విభాగంలో ఎవరికైనా సమస్యలొస్తే తమవద్దకు రావాలని ఎవరు కూడా అధైర్యపడొద్దని జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన హోంగార్డు రాజు కుటుంబానికి హోంగార్డు వెల్ఫేర్‌ఫండ్ కింద రూ.15వేల చెక్కును అతని బార్య మౌనికకు మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేశారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న హోంగార్డ్ ఆఫిసర్ శంకరయ్యకు మెడికల్ ఎయిడ్ కింద హోంగార్డ్ వెల్ఫేర్ ఫండ్ నుండి రూ.10వేల చెక్కును అతనికి అంజేశారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ కార్పోరేషన్ లోన్ లబ్ధిదారుల ఎంపిక



మహబూబాబాద్, ఏప్రిల్11, ప్రభాతవార్త

మున్సిపాలిటి కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో మంగళవారం ముస్లిం, మైనార్టీ కార్పోరేషన్ లోన్‌కు సంబందించి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, కమిషనర్ ప్రసన్నరాణి డ్రా పద్దతిలో ఎంపిక చేశారు. డ్రాలో పేరురాని వారు ఎవరు బాధపడోద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, మెప్మా డిఎంసి విజయ, మేనేజర్ శ్రీధర్, డౌలగర్ శంకర్, భూక్య రవి, జన్ను మహేందర్, లత, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్‌కిట్‌ల అందజేత



మరిపెడ, ఏప్రిల్11, ప్రభాతవార్త

మరిపెడ మున్సిపాలిటీలోని 5వ వార్డులో పేద ముస్లిం,మైనార్టీ కుటుంబాలకు 10రకాల నిత్యావసర సరకులతో కూడిన రంజాన్‌కిట్‌లను మహ్మద్ జహంగీర్, ముజాహిద్‌అలీల సహకారంతో మహ్మద్ మౌలాన, బద్రి ఉజామ, నోమనియ, కౌన్సిలర్ పానుగోతు సుజాతవెంకన్న, సయ్యద్ లతీఫ్‌లు ముస్లింలకు అందజేశారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

కురవి, ఏప్రిల్11, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు నారాయణ రాజేందర్ అధ్యక్షతన మహాత్మ జ్యోతిరావు పూలే 197 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు గొల్లపల్లి రజినికాంత్ మాట్లాడుతూ.. దళిత వర్గాల అభ్యున్నతికోసం పాటుపడిన, బడుగు,బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. పేద ప్రజల కోసం తన జీవితాన్ని దారపోశారన్నారు. ఆయన ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ రమేష్‌నాయక్, బెదద విశ్వనాదం, లక్ష్మయ్య, వీరభద్రం, లాలానాయక్, గణేష్, వీరభద్రం, ఆనందం, రాంచంద్రు, వెంకన్న, చందు, అనిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# నిరుద్యోగ మార్చ్‌ను జయప్రదం చేయండి



తొర్రూరు రూరల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

ఈ నెల 15న వరంగల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో జరిగే నిరద్యోగ మార్చ్‌ను జయప్రదం చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ సర్కార్ అవలంభిస్తున్న నిరుద్యోగ వ్యతిరేక విదానాలను ఎండగడుతూ గత కొద్దిరోజులుగా వివిధ పరీక్షా పేపర్ల లీకేజీలపై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు నిరుద్యోగ మార్చ్ నిర్వహిస్తున్నట్లు పెర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పెదగాని సోమయ్య, పూసల శ్రీమాన్, రాంమోహన్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, రంగు రాములు, రచ్చ కుమార్, కొలుపుల శంకర్, కోటేశ్వర్, సురేష్, సుధాకర్, యాకయ్య, రాజేష్, రాజ్‌కుమార్, సృజన్, రాజు, శివ, అభి, ఆనంద్, ప్రవీణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# విఓఏల సమస్యలు పరిష్కరించాలి

**తొర్రూరు రూరల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

వివోఏల ఎదుర్కొంటున్న సమస్యలు సత్వరమే పరిష్కరించాలని వివోఏ సంక్షేమసంఘం మండల అద్యక్షుడు సనికినేని శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వివోఏలతో కలసి ఎంపిపి తూర్పాటి చిన్న అంజయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత రెండు దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలను ఏర్పాటు చేసి వారిని అభివృద్ధి పరుచడంలో వివోఏల పాత్ర కీలకం అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో ప్రధానపాత్ర పోషిస్తున్నారన్నారు. పెరిగిన నిత్యావసర సరకుల ధరలకు అనుగుణంగా నెలకు రూ.26వేల వేతనాన్ని అందించాలని, సెర్ప్‌ఉద్యోగులుగా తమను గుర్తించాలని, ప్రమాధభీమా కింద రూ.10లక్షలు అందించాలని అన్నారు. వీవోఏల డిమాండ్‌లను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఎంపిపి హామి ఇచ్చినట్లు ఆయన పెర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఈదునూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి అనుమాండ్ల మంజుల, కోశాధికారి సఖినా, ప్రతినిధులు కల్లెడ రజిత, కోమల, దర్గయ్య, మురళి, రాధిక, ప్రమీళ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి వేడుక



**తొర్రూరు రూరల్, ఏప్రిల్11, ప్రభాతవార్త**

తొర్రూరు మున్సిపాలిటీ కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. దళితరత్న కమిటీ కో ఆర్డినేటర్ సోమారపు ఐలయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్డివో రమేష్, డిఎస్పి రఘు, నర్సియ్య, మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్యలు పాల్గొని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికై నిరంతరం పోరాడిన బహుజనుల గొంతుక మహాత్మజ్యోతిరావుపూలే అని కొనియాడారు. అదే విదంగా మండలంలోని అమ్మాపురం గ్రామంలో బహుజన కులసంఘాల ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. అయా కార్యక్రమంలో కౌన్సిలర్‌లు శ్రీనివాస్, డి.శంకర్, జైసింగ్, జలీల్, నాయకులు మురళీకృష్ణ, వెంకన్న, కిషన్‌నాయక్, శేఖర్, రమేష్, ప్రవీణ్‌రాజ్, శ్రీనివాస్, బిందుశ్రీను,రవీందర్‌లు అమ్మాపురంలో కొత్తూరి రమేష్, మార్క శ్రీనివాస్, గట్టు నవీన్, మద్దెల రాజు, గుండా సురేష్, జంపాల యాకయ్య, డోనక ఐలయ్య, సంతోష్‌గౌడ్, మార్క ప్రకాష్, గుంటుక వెంకటేష్, యాకయ్య, శ్రీకాంత్, వీరేష్‌గౌడ్, కృష్ణమూర్తి, రమేష్ తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

## పూలే జయంతి వేడుకలు

**దంతాలపల్లి, ఏప్రిల్11, ప్రభాతవార్త**

మండలకేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గునిగంటి మోహన్, మండల కార్యదర్శి బండి శ్రీనివాస్, వీరభద్రాచారి, పూల్లాచారి, వెంకన్న, చిత్రారెడ్డి, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో...**

మండలకేంద్రంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు సందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్‌గౌడ్, భూక్య కాంతమ్మ, తాడ పూర్ణచందర్‌రెడ్డి, గుగులోతు లక్ష్మణ్‌నాయక్, బుల్లెట్ కృష్ణ, దాసరి మురళి, కారిపోతుల ఉప్పలయ్య, అల్లం సాయికుమార్, చింత శివకుమార్, బిక్షపతి, ఉమేష్, రమేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మాలలకు ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయి : మాలమహానాడు

**నెల్లికుదురు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

మాలలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీరని అన్యాయం చేస్తున్నాయని, సామాజికంగా, రాజకీయంగా, ఆర్దికంగా మాలలు అణచివేతకు గురౌతున్నారని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పల్లి సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని అమూల్య గార్డెన్‌లో జాతీయ మాలమహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మాలల ఆత్మగౌరవ సమ్మేళన కార్యక్రమం జిల్లా అధ్యక్షులు గుర్రాల లింగయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరైన సందర్భంగా జాతీయ ఉపాధ్యక్షులు మన్నె బాబురావు, పోలీట్ భ్యూరో చైర్మెన్ అశోద బాస్కర్‌లతో కలిసి మాట్లాడుతూ.అమొదటగా నెల్లికుదురు పట్టణ కేంద్రం నుండి గార్డెన్ వరకు నీలిరంగు జెండాలతో బారీ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర,జిల్లా,మండల బాద్యులు మేధిరి భవాణి, బెజ్జం రమేష్, దాసరి ప్రకాష్, గుండాల బిక్షం,బొడ్డు అశోక్, చందా శ్రీనివాస్, లవకుమార్, దాసరి యాకయ్య, కారెం ప్రశాంత్, అనపర్తి వీరన్న,బొడ్డు రమేష్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళన సన్నాహాక సమావేశం

**నర్సింహులపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర కళ్యాణ మండపంలో మంగళవారం ఈనెల 16న నిర్వహించే బిఅర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముందస్తుగా సన్నాహాక సమావేశంను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిధిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరై మాట్లాడుతూ...ముఖ్యమంత్రి కేసిఅర్ తెలంగాణలో ప్రవేశపెడ్తున్న సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. తెలంగాణలోని ప్రతి ఇంటికి ఏదోవిదమైన సంక్షేమ పథకాలు చేరుతున్నాయన్నారు. మరోసారి బిఅర్ఎస్ పార్టీకి అవకాశం ఇస్తే భారతదేశంలోనే అభివృద్ధిలో నంబర్ 1గా నిలుస్తుందన్నారు. పార్టీ కార్యకర్తలు ఐక్యంగా ఉండి పార్టీ గెలుపుకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుల మైదం దేవేందర్, వైస్ ఎంపిపి జాటోతు దేవేందర్, మండల సర్పంచ్, ఎంపిటీసి ఫోరం అధ్యక్షులు మెరుగు శంకర్, రవినాయక్‌లు, ఎండి ఖాజమీయ, మండల రైతు బందు కోఆర్డినేటర్ ఎల్లు మదుసూదన్‌రెడ్డి, టేకుల యాదగిరిరెడ్డి,కాలుసాని దామోదర్‌రెడ్డి, జిల్లా రైతు సమితీ సభ్యులు తోట సురేష్, తొర్రూరు ఏఎంసీ డైరెక్టర్ కొత్త రవీందర్‌రెడ్డి,ఎస్సి,ఎస్టిసెల్‌ల అధ్యక్షులు వీరన్న, వంశీనాయక్,సురేష్‌లతోపాటు వివిద గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్ల తనిఖీ

**తొర్రూరు రూరల్, ఏప్రిల్11, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని వివిధ స్కానింగ్ సెంటర్‌లను ప్రాధమిక వైద్యాధికారిని మీరజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ నిబందనల ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరిత్య నేరం అన్నారు. ఆయా నర్సింగ్ హోమ్‌లలో సాధారణ ప్రసవాలు, ఆపరేషన్ డెలివరీల నమోదును ప్రతినెల జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై కత్తితో దాడి

**దంతాలపల్లి, ఏప్రిల్11, ప్రభాతవార్త**



మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో మంగళవారం మహిళపై ఎరుకొండ నరేష్ అనే వ్యక్తి కత్తితో దాడిచేసి గాయ పరిచాడు. ఎస్సై జగదీష్ కథనం ప్రకారం.. నరేష్ అనే వ్యక్తి తన తండ్రి కుమారస్వామి వృత్తిలో భాగంగా ప్రవీన్‌కు రేకులు వేశాడని, అది నచ్చని నరేష్ ప్రవీణ్ కుటుంబంపై దాడికి వెళ్లిన సమయంలో అతను ఇంట్లో లేకపోవడంతో ఇంట్లో ఉన్న తన తల్లి సునితను కత్తితో గాయపరిచి పారిపోయాడని అన్నారు. నరేష్‌పై కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగదీష్ తెలిపారు.

# అంబేడ్కర్ విగ్రహంపై నిర్లక్ష్యం

## మూడేళ్లుగా బస్టాండ్‌లోనే..!
## పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

గూడూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి అవమానం జరుగుతున్న పరిస్థితి గూడూరు మండల కేంద్రంలో నెలకొని ఉంది. దాదాపు ముప్పయ్యేళ్ల క్రితం బస్టాండ్ సెంటర్‌లో ఆవిష్కరించిన అంబేడ్కర్ విగ్రహాన్ని మూడు సంవత్సరాల క్రితం రోడ్డు వెడల్పు పనుల నెపంతో తొలిగించి పక్కనే ఉన్న బస్టాండ్ ప్రాంగణంలో పెట్టి ఇప్పటికీ అలాగే వదిలేసారు. పట్టణంలో అప్పటి నుండి ముందుకు సాగని రోడ్డు పనుల కారణంగా అంబేడ్కర్ విగ్రహాన్ని తిరిగి ప్రతిష్టించే చర్యలు ఎవరు కూడా చేపట్టని పరిస్థితి ఉంది. జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా గూడూరు బస్టాండ్ సెంటర్‌లో రోడ్డు వెడల్పు చేస్తున్నట్లు చెప్పిన సదరు కాం ట్రాక్ట్ కంపెనీ వారు సెంటర్‌లో ఉన్న అంబ్కేడర్ విగ్రహంతో పాటు తెలంగాణతల్లి విగ్రహం, దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహాలను కూడా తొలిగించి బస్టాండ్ ప్రాంగణంలోకి తరలించారు. అప్పట్లో ఆయా సంఘాలు, పార్టీల వారు వ్యక్తం చేసిన అభ్యంతరం నేపథ్యంలో రోడ్డు పనులు పూర్తి కాగానే విగ్రహాలను తిరిగి యథాస్థానాల్లో పెట్టిస్తామని హామీ ఇచ్చారు. కాగా రోడ్డు వెడల్పు పనులు జరగకపోవడంతో విగ్రహాలను పట్టించుకోవడం లేదు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ను స్మరించుకుంటూ అనేక చోట్ల ఆయన విగ్రహాలను పెట్టి గౌరవిస్తుంటే గూడూరులో మాత్రం ఇందుకు భిన్నంగా జరుగుతున్న తీరు అంబేడ్కర్‌వాదులను ఆగ్రహానికి గురిచేస్తున్నది. స్థానిక ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎన్‌హెచ్ అధికారులు ఈ పరిస్థితిపై తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు దారి తీస్తున్నది. అంబేడ్కర్ జయంతి, వర్ధంతి వేడుకలకు బస్టాండ్ సెంటర్‌లో ఫ్లెక్సీలు పెట్టి కార్యక్రమాలు వెళ్లదిస్తున్న నిర్వాహకులు బస్టాండ్ ప్రాంగణంలో దుమ్ముకొట్టుకు పోతున్న అంబేడ్కర్ విగ్రహాన్ని మా త్రం పట్టించుకోవడం లేదు. మళ్లీ ఈనెల 14న అంబేడ్కర్ జయంతి నాటికి కూడా ఈ విగ్రహాన్ని అక్కడి నుండి తీసి రోడ్డుపై ఆవిష్కరించే పరిస్థితి కనిపించడంలేదు. అయితే ఎన్‌హెచ్ కాంట్రాక్టర్లు, అధికారులను తాము నిలదీస్తున్నప్పటికీ ఎప్పటికప్పుడు ఏదో సమాధానం చెప్పి తప్పించుకుంటున్నారని, విగ్రహాన్ని రోడ్డు పెట్టిస్తామని మాట దాటేస్తున్నారని స్థానిక అంబేడ్కర్ యువజన సంఘం ప్రతినిధులు అంటున్నారు. వారం రోజుల క్రితం కూడా వస్తామని చెపితే తామంతా గంటల కొద్ది ఎదురు చూసామని, చివరికి రాకుండా తప్పించుకున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఎన్‌హెచ్ కాంట్రాక్టర్లు, అధికారులు భాధ్యతారాహిత్యంగా వ్యవహరించకుండా బస్టాండ్‌లో ఉంచిన అంబేడ్కర్ విగ్రహాన్ని తిరిగి సెంటర్‌లో ఏర్పాటు చేయించేందుకు సత్వర చర్యలు తీసుకొని భారత రాజ్యాంగ నిర్మాతకు తగిన గౌరవం ఇవ్వాలని పట్టణవాసులు కోరుతున్నారు.

### విగ్రహాన్ని ఎస్సీ కాలనీకి తరలిస్తాం....

గూడూరు బస్టాండ్ ప్రాంగణంలో పెట్టి ఉంచిన అంబేడ్కర్ విగ్రహాన్ని గూడూరు ఎస్సీ కాలనీకి తరలించి అక్కడ ఆవిష్కరించేందుకు ఏర్పాట్లు చేస్తామని అంబేడ్కర్ యువజన సంఘం, మాలమహానాడు ప్రతినిధి చీదురు వెంకన్న తెలిపారు.



అంబేడ్కర్ విగ్రహం విశయంలో ఎన్‌హెచ్ కాంట్రాక్టర్లు, అధికారులు వ్యవహరిస్తున్న తీరు తమకు మనోవేదన కలిగిస్తున్నదన్నారు. రాజ్యాంగ పరంగా సంక్రమించిన రిజర్వేషన్ ద్వారా ఉద్యోగం పొంది ఉన్నత స్థాయిలో ఉన్న ఓ అధికారి అంబేడ్కర్ విగ్రహాన్ని అందించేందుకు ముందుకొచ్చారని, ఆ విగ్రహాన్ని బస్టాండ్ సెంటర్‌లో పెట్టించి, బస్టాండ్ ప్రాంగణంలో ఉంచిన పాత విగ్రహాన్ని ఎస్సీ కాలనీకి తరలిస్తామని తెలిపారు. అయితే ఈ పని కనీసం అంబేడ్కర్ జయంతి లోపైనా చేస్తే దానికి సార్థకత లభించే అవకాశం ఉంది. కనీసం వీరైనా ఆ దిశగా చర్యలు చేపడతారని ఆశిద్దాం...

## ఘనంగా జ్యోతిబా పూలే జయంతి



గూడూరు/కేసముద్రం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

ప్రముఖ సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతీరావుపూలే 196వ జయంతిని గూడూరు, ఇనుగుర్తి మండలాల్లో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. గూడూరులోని విద్యా వనరుల కేంద్రంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. జో ్యతిరావుపూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్నంది రామయ్య మాట్లాడుతూ పూలే కేవలం అణచివేతకు గురవుతున్న కులాల పక్షాన పోరాడడమే కాకుండా అగ్రవర్ణ వితంతువుల పునర్వివాహాలకు కూడా కృషి చేసారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు మోకాళ్ల వెంకన్న, చుంచ బాలయ్య, టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు సోమ రవి, ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

### ఇనుగుర్తి(కేసముద్రం)లో....

ఇనుగుర్తి మండల కేంద్రంలో మంగళవారం అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సామాజిక తత్వవేత్త, సంఘ సంస్కర్త జ్యోతిరావుపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈమేరకు గ్రామ కూడలిలోని గ్రంథాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సామాజిక రుగ్మతలపై మొట్టమొదటిగా పోరాటాలు చేసిన మహోన్నత వ్యక్తిగా పూలే చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం ఎస్ఐ తిరుపతి, అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గుజ్జునూరి లక్ష్మయ్య, సర్పంచ్ దార్ల రాంమూర్తి, ఉపసర్పంచ్ దేవేందర్, కట్టయ్య, దర్గయ్య, పంచాయతి కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ పోరాట యోధుడు వాసుదేవరావు



కొత్తగూడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

గోదావరి లోయ శ్రీకాకుళ రైతాంగ పోరాట యోధుడు విరామెరుగని అజ్ఞాత సూర్యుడు పైల వాసుదేవరావు 13వ వర్ధంతి సందర్భంగా కొత్తగూడలో స్థానిక సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ పాలడుగుల కృష్ణ స్మారక భవనంలో పైలా వాసుదేవరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అదేవిధంగా మహాత్మ జ్యోతిరావుపూలే 196వ జయంతి సందర్భంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా బూర్క బుచ్చిరాములు మాట్లాడుతూ శ్రీకాకుళ గోదారిలోయ ప్రతిఘటన పోరాట యోధుడు వాసుదేవరావు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నక్సల్ బరి వసంత మేఘ గర్జన శ్రీకాకుళ గిరిజన సాయుధ పోరాటంలో విరామమెరుగని విప్లవ పోరాటాలను నిర్వహించి అనేక ఎన్‌కౌంటర్లను పోలీసు నిర్భందాన్ని నిర్వహించి అనేక ఎన్‌కౌంటర్లను పోలీసు నిర్భందాన్ని ఎదుర్కొని వివిధ ప్రజల పక్షాన నిలబడి రాజీలేని పోరాటాలను నిర్వహించిన పైలా వాసుదేవరావు పోరాట స్ఫూర్తిని ఉనికి పుచ్చుకొని ఆశయ సాధనకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదగిరి యుగేందర్, ఏఐకేఎంఎస్ మండల ప్రధాన కార్యదర్శి గట్టి సురేందర్, గజ్జి సోమన్న, పసునూరి రాజమల్లు, ఇఫన్ట ఏరియా కమిటీ కార్యదర్శి సిద్దబోయిన జీవన్, నరేష్, జామ్లా పోతుగంటి వెంకన్న, గొగ్గెల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం



గూడూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

గూడూరు ఎక్సైజ్ కార్యాలయలో మంగళవారం వాహనాల వేలం ప్రక్రియ నిర్వహించారు. వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం బహిరంగ వేలం వేసారు. గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కొంత కాలంగా బెల్లం, పటిక, గుడుంబా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన సందర్భంలో సీజ్ చేసిన వాహనాలను స్థానిక ఎక్సైజ్ కార్యాలయంతో పాటు కొత్తగూడ, గూడూరు పోలీస్‌స్టేషన్ల ప్రాంగణాల్లో కూడా పెట్టి ఉంచారు. కాగా మంగళవారం ఎక్సైజ్ సూపరిండెంట్ కిరణ్ సమక్షంలో ఈ వాహనాలకు ఎక్సైజ్ కార్యాలయ ప్రాంగణంలో బహిరంగవేలం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన 80 మంది వాహనాల వేలంలో పోటీ పడినట్లు తెలిసింది. వేలంలో రెండు టవేరా, ఒక కారు, ఒక ఆటో, ఒక అశోక్ లెలాండ్ గూడ్స్ వాహనం అమ్ముడు పోయినట్లు సిఐ భిక్షపతి తెలిపారు. వేలం ద్వారా సమకూరిన ఆదాయానికి సంబంధించిన పూర్తి వివరాలను బుధవారం అందజేస్తామని సిఐ తెలిపారు.

## చోరీలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### గ్రామాల్లో పోలీసుల ప్రచారం



గూడూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా చోటు చేసుకుంటున్న చోరీ సంఘటనలపై ప్రజలను అప్రమత్తం చేసే పనికి పోలీసులు శ్రీకారం చుట్టారు. ప్రధానంగా తాళాలు వేసి ఉన్న ఇళ్లనే టార్గెట్ చేస్తూ దొంగలు పట్టపగలే చోరీలకు పాల్పడుతుండడంతో చోరీల నివారణకు ప్రజల సహకారం పోలీసులకు అవసరమనే తీరులో ప్రచారం చేపట్టారు. ఈమేరకు మంగళవారం ఒక ఆటోలో మండల కేంద్రంతో పాటు గ్రామాలలో తిరిగిన పోలీసులు మైకుల ద్వారా ప్రజలకు తెలియజెప్పే ప్రయత్నం చేసారు. పలు సూచనలతో కూడిన ఫ్లెక్సీని ప్రింట్ చేయించి ప్రదర్శించారు. వేసవిలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇళ్లకు సరైన తాళాలు వేసుకొని వెళ్లాలని, ఇంట్లో విలువైన వస్తువులు, ఆభరణాలు ఉంచకుండా జాగ్రత్త పడాలని సూచించారు. వాటిని బ్యాంకులలో భధ్రపరచుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతూ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఇళ్లకు తాళాలు వేసి వేరే ఊర్లకు వెళ్లే వారు పోలీసులకు సమాచారం ఇచ్చి వెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్ఐ దిలీప్ మాట్లాడుతూ దొంగతనాల నివారణకు గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడానికి ఆయా పంచాయతీల పాలకవర్గాలు, గ్రామ పెద్దలు ముందుకు రావాలని కోరారు. పోలీసుల సూచనలు పాటిస్తూ ఎప్పటికప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తమకు సహకరించాలని కోరారు.

## మట్టెవాడ ఎహెచ్‌ఎస్ వార్డెన్ సస్పెన్షన్

గూడూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

మండలంలోని మట్టెవాడ గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాల వార్డెన్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఎహెచ్‌ఎస్‌కు చెందిన విద్యార్థి వాసం వర్షిత్‌కుమార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటనకు వార్డెన్ భాధ్యుడిని చేస్తూ అధికారులు ఈ చర్యలు చేపట్టారు. ఎహెచ్‌ఎస్‌లో 5వ తరగతి చదువుతున్న వర్షిత్ ఈనెల 10న మరో బాలుడితో కలిసి బయట రోడ్డుపై సైకిల్‌పై వెళుతున్న క్రమంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టిన ప్రమాదంలో వర్షిత్‌కుమార్ అక్కడికక్కడే మృతి చెందిన విశయం తెలిసిందే. కాగా దీనిపై సీరియస్‌గా స్పందించిన ఐటిడిఎ పిఓ శాఖాపరమైన చర్యలు చేపట్టారు. వార్డెన్ సురేందర్‌ను సస్పెండ్ చేస్తూ పిఓ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎటిడిఓ భాస్కర్ తెలిపారు.

# ప్రభుత్వాన్ని బద్నాంచేసే పనిలో బీజేపీ, కాంగ్రెస్‌పార్టీలు

## పార్టీ శ్రేణులను కాపాడుకునే బాధ్యత నాది.. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు







**పాలకుర్తి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసే పనిలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఉన్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని వావిలాల, ముత్తారం గ్రామాలలో బీఆర్ఎస్‌పార్టీ ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కోలాటాలు,డప్పు చప్పుళ్లతో, ఎడ్లబండి తో స్వాగతం పలికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆయన సతీమణి ఉషాదయాకర్‌రావు గిరిజనులతో కలిసి నృత్యం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కొన్ని అరాచక శక్తులు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలని అస్థిర పరచాలనిచూస్తున్నాయన్నారు. అలాంటి శక్తులే తెలంగాణ ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు పన్నుతున్నాయని అలాంటి కుట్రలను చేధిస్తున్న సీఎం కేసీఆర్ మాత్రం ప్రజల బాగోగుల గురించే ఆలోచిస్తున్నారని తెలంగాణ ప్రగతి లక్ష్యంగా సీఎం పనిచేస్తున్నారని అన్నారు. పార్టీ పరంగా ప్రజల పరంగా ప్రజలంతా ఐకమత్యంగా ఉండి అలాంటి కుట్రలను దీటుగా ఎదుర్కోవాలని సీఎం కేసీఆర్‌ను పార్టీని ప్రభుత్వాన్ని కాపాడుకోవాలని అందుకు పార్టీ శ్రేణులు సర్వసన్నద్దంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి హాజరై మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మార్గ నిర్దేశనంలో తెలంగాణ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందని, రాష్ట్ర అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేయాలని, విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. సమావేశంలో ఎంపీపీ నల్లనాగిరెడినడ, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు గంట పద్మ, భాసనకర్ మేడిద రజిత, సమ్మయ్య, కలువల భాస్కర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు నవీన్‌కుమార్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

## జిల్లా కలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్, ఏప్రిల్11, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై సంబందిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పెద్దవంగర మండలంలో ముందుగా ధాన్యం రానున్నందున అక్కడ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా రైతులు భద్రపరుచుకునే విధంగా అవగాహన పరుచాలన్నారు. కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యం తడిసిపోకుండా భద్రపరుచుకునేందుకు టార్పాలిన్‌లు ముందస్తుగా సిద్ధం చేసుకోవాలన్నారు. అలాగే అవసరాలకు తగ్గట్టుగా గన్ని బ్యాగ్స్ సిద్ధంచేసుకోవాలన్నారు. కేసముద్రం, కురవి మండలాల్లో తగ పిర్యాదులను దృష్టిలో పెట్టుకొని ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ డేవిడ్, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, ఆర్డివోలు కొమురయ్య, రమేష్, సివిల్‌సప్లై జిల్లా మేనేజర్ కృష్ణవేణి, పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, సహకార శాఖ అధికారి ఖుర్షిద్, మార్కెటింగ్ అధికారి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంసీహెచ్ దవాఖానకు ఒకే ఒక్కడు..!

## ఆస్పత్రిలో అన్నీఉన్నా వైద్యులు మాత్రం కరువు

## రేడియాలజిస్ట్ లేమితో ఇబ్బందిపడుతున్న గర్బిణీలు

**జనగామ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మాతా శిశు సంరక్షణ ఆరోగ్యకేంద్రాల్లో పేదలకు అందుతున్న సేవలు వెలకట్టలేనివి. ప్రైవేటుకు వెళ్లకుండా ప్రభుత్వ దవాఖానల్లోనే కాన్పులకు వచ్చేందుకు ఎన్నోరకాల పథకాలను ప్రవేశపెట్టినప్పటికీ జనగామ మాతాశిశు ఆరోగ్యకేంద్రంలో వైద్యుల కొరతతో గర్బిణీలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఇందులో ప్రధానంగా ఎంసీహెచ్ దవాఖానకు మొత్తంగా ఒక్కరే రేడియాలజిస్ట్ ఉన్నందున స్కానింగ్ సేవలకు వస్తున్న గర్బిణీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు గర్బిణీలు వాపోతున్నారు. ఇదిలా ఉండగా జిల్లాలో 16పీహెచ్‌సీ ఆరోగ్యకేంద్రాల ద్వారా స్కానింగ్ అవసరం ఉన్న 4,8,9నెలల గర్బిణీలను 102 వాహనాల్లో జనగామ మాతాశిశు ఆరోగ్యకేంద్రానికి తీసుకవచ్చి కడుపులో పెరుగుతున్న పిండం అవయవాల కదలికలను పరిశీలించి పిండం పెరుగుదలకు అవసరం ఉన్న ఔషధాలను తీసుకుని వెళ్లుతుంటారు. జిల్లా మొత్తానికి ఎంసీహెచ్‌లో అల్ట్రాసౌండ్ స్కానింగ్ రెండుపరికరాలు, టిఫా స్కానింగ్ ఒకటి ఉన్నప్పటికీ రేడియాలజిస్ట్ వైద్యులు మాత్రం ఒక్కరే ఉండటం గమనార్హం. ఉన్న ఒక్క రేడియాలజిస్ట్ సెలవుల్లో వెళ్లితే దవాఖానకు వచ్చే గర్బిణీలకు తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు స్కానింగ్‌సెంటర్‌కు వెళ్లాల్సి వస్తుందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అంతేగాకుండా ఓపీ సేవల్లో స్కానింగ్‌కువచ్చే వారిలో రోజుకు 50మందికి మాత్రమే స్కానింగ్ చేపడుతూ మిగతా వారిని మరోరోజు రమ్మని చెబుతున్నట్లు గర్బిణీలు తెలుపుతున్నారు. జిల్లా మొత్తంగా ఒక్క రేడియాలజిస్ట్ మార్చి మాసంలో చిన్నపిల్లలకు చెందిన 1032ఎక్స్‌రేలు, అల్ట్రాసౌండ్ స్కానింగ్ 482, టిఫా 150మందికి స్కానింగ్‌లు నిర్వహించడం జరిగింది. దవాఖానలో వస్తున్న గర్బిణీలకు సంఖ్యకు ఇద్దరు లేదా ముగ్గురు రేడియాలజిస్ట్‌లు అవసరమున్నా ఒక్కరితోనే స్కానింగ్ సేవలు నిర్వహించడంపట్ల దవాఖానకు వచ్చేవారుస్కానింగ్ సేవలపై ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ విభాగాల సేవలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎప్పటికప్పుడు పరిశీలన చేపడుతూ పేదలకు సేవలు అందించాల్సిన అవసరంఎంతైనా ఉంది. ప్రస్తుతం ఎంసీహెచ్ కార్యనిర్వహణ అధికారి, తాత్కాలిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఒక్కరే ఉండడంతో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉందని తెలుస్తుంది. జిల్లా అధికారులు వెంటనే స్పందించి పేద ప్రజలకు స్కానింగ్ సేవల్లో ఇబ్బందులు లేకుండా చూడాలని గర్బిణీలు కోరుతున్నారు.





# బొల్లికుంటను సందర్శించిన అధికారులు

## వార్తకు స్పందన



**నర్సంపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

పట్టణ శివారు పాఖాల రోడ్డులో గల బొల్లికుంటను మంగళవారం ఐబిఎఇ, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు సందిర్శించారు. వార్త పేపర్‌లో నర్సంపేటలో రెచ్చిపోతున్న మట్టిమాఫియా అనే శీర్షికతో ప్రచురించిన వార్త కథనానికి స్పందించిన అధికారులు బొల్లికుంటను సందర్శించారు. ఐబి ఎఇ వినిత్, ఆర్ఐ రజాక్‌లు సందర్శించి అక్రమ తవ్వకాలను అరికడుతామని తెలిపారు.

# టెన్త్ పరీక్షల సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**బచ్చన్నపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల సరళిని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగామని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144సెక్షన్ అమలుచేసి పరీక్షా కేంద్రంలోకి ఇతరులను ఎవరిని అనుమతించకుండా విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని ఏర్పాట్లు చేసి పరీక్షలు నిర్వహిస్తున్నామని మంగళవారంతో రెగ్యులర్ పరీక్షలు సజావుగా నిర్వహించామని ఒకేషనల్ పరీక్షలు మిగిలి ఉన్నాయని తెలిపారు. ఈ తనికీల్లో ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, సెంటర్ సూపరింటెండెంట్ సిబ్బంది ఉన్నారు.



# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు

## మహిళా విద్యకు మార్గదర్శకులు మహాత్మ జ్యోతిబా పూలే.. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్



**ములుగు జిల్లా, ప్రభాతవార్త:** మహిళా విద్య మార్గదర్శకులు మహాత్మా జ్యోతిబా పూలే అని, నేటితరం వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మహిళా విద్యకు పెద్దపీట వేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి జన్మదిన వేడుకల సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ వైవి.గణేష్, డిఆర్ఓ రమాదేవిలతో కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడు, సమాజ శ్రేయస్సు కోసం, స్త్రీ విద్య అభివృద్ధి కోసం అహర్నిశలు తపించిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిబా పూలే అని అన్నారు. జ్యోతి బా పూలే 200 సంవత్సరాల క్రితమే బాలికల విద్య కోసం పాఠశాలలు ప్రారంభించడం వల్లనే నేడు విద్యలో బాలికలు ముందున్నారని అన్నారు. మహిళల విద్య కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరు చూడాలని, మహిళకు విద్యాధికారాలుగా చేయాలన్నారు. బడుగు బలహీన వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం, బాలికల విద్య కోసం, వెనుకబడిన తరగతుల సాధికారత కోసం మహాత్మ జ్యోతిబా పూలే ఎనలేని కృషి చేశారన్నారు. వారి ఆశయ సాధన కోసం నేటి తరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి లక్ష్మణ్, కలెక్టరేట్ కార్యాలయ ఏఓ విజయ భాస్కర్, సూపరిండెంటేకల విశ్వప్రసాద్, రాజ్‌ప్రకాష్, రవీందర్, కలెక్టరేట్, ఆర్డీఓ కార్యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.